18 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

శనివారం 25 జనవరి 2025 | పేజీలు : 13


## ఉరుకురికి కట్టిండ్రు... ఉత్తగానే పెట్టిండ్రు

- అక్కరకు రాకుండాపోతున్న పల్లె ప్రగతి పనులు
- రైతు వేదికలకు తాళాలు
- సెగ్రిగేషన్ షెడ్ల బయటే చెత్తకుప్పలు.. ఆరుబయటే కాల్చివేత
- గ్రామ శివార్లలో పల్లె ప్రకృతి వనాలు... ఇంట్రెస్ట్ చూపని ప్రజలు
- ఎక్కడో ఊరవతల ఉపయోగం లేక వృథాగా మారిన స్మశానవాటికలు



3 లో

గ్రామ పంచాయతీల్లో సగానికి పైగా పల్లెలు, పట్టణాలు స్థానిక సమస్యలతో అస్తవ్యస్తంగా మారాయి. వైకుంఠధామాలు, డంపు యార్డులు, పల్లె ప్రకృతివనాలు, క్రీడా మైదానాలు వంటి వాటిపై అధికారుల నిర్లక్ష్యం కొట్టినట్టు కనిపిస్తుంది. అప్పట్లో సర్పంచులపై ఒత్తిడి తెచ్చి హడావిడిగా పనులను చేపట్టారు. కానీ వాటి నిర్వహణ చేపట్టకపోవడంతో అవి నిరూపయోగంగా మారాయి. వీటిని కట్టడానికి అప్పటి సర్పంచులు అప్పులు చేసి నిర్మించారు. రూ.లక్షలు ఖర్చు చేసి కట్టిన రైతు వేదిక, పల్లె ప్రకృతివనాల గేట్లకు తాళాలు వేలాడుతున్నాయి. డంపింగ్ యార్డు వాడకంలో అలంకారంగా మారాయి. స్మశాన వాటికలు ఊరుకు దూరంగా ఎక్కడో కట్టడంతో సరైన రహదారి లేక నిరుపయోగంగా మారాయి. వీటిని అందుబాటులోకి తీసుకురావాలని ఆయా గ్రామాల ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :

### ప్రజలకు నిరంతర

## సేవ చేయడమే నా కర్తవ్యం

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 24)ః ప్రజలకు నిరంతరం సేవ చేయడమే నా కర్తవ్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో 66.22 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో సీసీ రోడ్లు, పార్కులకు, వివిధ అభివృద్ధి పనులకు ఏ శంకుస్థాపనలు, రామయ్యగూడ ఎంఐజిలో అమృత్ 2. పథకం క్రింద 12 కోట్ల నిధులతో నీటి సరఫరా అభివృద్ధి, కాలనీ పార్కు పనులకు శంకుస్థాపన గావించారు.అదేవిధంగా రిక్షా కాలనీలో 1.43 కోట్ల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపనలు చేశారు.

ఈ కార్యక్రమాల్లో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ కే.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్లు శ్రీదేవి, స్వాతి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, డీఎంహెఓ వెంకటరవణ, ఆర్డీవో వాసు చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

## ఘన స్వాగతం



శంషాబాద్, నేచర్ న్యూస్ ( జనవరి 24) ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పెట్టుబడుల నేపథ్యంలో దావోస్ లో పర్యటించి విజయవంతంగా తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే 16 విదేశీ సంస్థలతో లక్ష 70 వేలకోట్ల విదేశీ పెట్టుబడితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి రావడం రాష్ట్ర అభివృద్ధికి ఒక మైలురాయని దీనివల్ల 70 వేల ప్రత్యేక్ష పరోక్షంగా ఉపాధి అవకాశాలు దొరికే అవకాశం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎంపీలు శంషాబాద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహిత దారుణ హత్య

- ఉలిక్కిపడ్డ సమీప ప్రాంత ప్రజలు
- క్లూస్ టీంతో వివరాలు సేకరించిన పోలీసులు
- దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు
- ప్రత్యేక బృందాలుగా సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :**ఓ వివాహిత దారుణ హత్యకు గురైంది. మీర్ పేట హత్య మరువకముందుకే మేడ్చల్ మండలంలోని మునీరాబాద్ హత్యోదంతం వెలుగులోకి రావడంతో సమీప ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు. మేడ్చల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మునీరాబాద్ గ్రామ సమీపంలో గల ఓఆర్ఆర్ కింద 25 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వయసున్న ఓ వివాహిత మొహంపై బండరాళ్లతో కొట్టి గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి హత్యకు గురైన వివాహిత మొహం కనిపించకుండా పెట్రోల్ పోసి తగలబెట్టారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమాచారం అందుకున్న మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

**ఉలిక్కిపడ్డ సమీప ప్రాంత ప్రజలు :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న మీర్ పేట హత్య మరువకముందే మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామ శివారులో హత్య జరగడంతో మునీరాబాద్ గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు జిల్లా ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మిగతా 3లో

## అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు

- ప్రతి గ్రామానికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే కాలె యాదయ్య
- పల్గుట, ముడిమ్యాల, కుమ్మెర గ్రామంలో రూ.35లక్షలతో సీసీ రోడ్డు పనులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ఃరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని పల్గుట్ట గ్రామంలో రూ. 10లక్షలు, ముడిమ్యాల గ్రామంలో రూ. 15లక్షలు, కుమ్మెర గ్రామంలో రూ. 10లక్షల ఎన్ఆర్జీస్, ఎన్డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలె యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ అమలు చేయనున్న సంక్షేమ పథకాలైన రేషన్ కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా వంటి పథకాలను అర్హులకు గుర్తించేందుకు ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో వైఎస్సార్ గ్రామసభలు నిర్వహించి పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలకు సీసీ రోడ్డు ఎన్ఆర్జీస్, ఎన్డీఎఫ్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు జనార్దన్‌రెడ్డి, వెంకటేశంగుప్తా, జహంగీర్, పడాల ప్రభాకర్, నర్సింలు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండు, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, డైరెక్టర్లు నరేందర్, జనార్దన్, ఎంపీడీవో హిమబింధు, ఎంఈవో పురన్‌దాస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## గ్రామసభల తేదీని పొడిగించి అర్హులైన ప్రజలందరికీ న్యాయం చేయాలి : బిజెపి నాయకులు కందాల బలదేవరెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 24) : అర్హులైన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు దారులు చాలామంది మిగిలిపోయారని,రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తూ కొరకు తేదీని పొడిగించాలని బిజెపి నాయకులు కందాల బలదేవరెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బలదేవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 21వ తేదీ నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి రేషన్ కార్డు మరియు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, దరఖాస్తులు పూర్తి చేయని వారు ఇంకా చాలామంది మిగిలిపోవడం వల్ల తీవ్ర ఆవేదన చెందుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తేదీని పొడిగించి మరిన్ని దరఖాస్తులు తీసుకోవలసిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.అధికారులు తీసుకున్నటువంటి దరఖాస్తులకు ఎకనాలెడ్జ్మెంట్ ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇంటి పక్కన ఖాలి స్థలం ఉన్నవారితో పాటు ఖాళీ స్థలం లేని వాళ్లకు కోహెడ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ లో 167/1 ఎస్సీ హాస్టల్ వెనుకవైపు లో గల ప్రభుత్వ భూమిలో అర్హులైన పేదలందరికీ 60 గజాల చొప్పున ఖాళీ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ స్కీం కింద 5 లక్షలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.24వ తేది చివరి రోజు కావడంతో దరఖాస్తుదారుల కోసం దరఖాస్తు ఫారంలో వారి వివరాలు వ్రాసి ఇచ్చి సరైన పత్రాలు జత చేసి దరఖాస్తుదారులకు సహాయపడడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్త రామ్ రెడ్డి, బిక్షపతి, సింగిరెడ్డి రాంరెడ్డి, సామల యుగంధర్ రెడ్డి, కొమిరిశెట్టి దయాకర్,శ్యామల యూసుఫ్ రెడ్డి, కొత్త జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల డ్రామాలు ఆపండి..ప్రజలను పక్కదారి పట్టియకండి

▶▶ దరఖాస్తులు స్వీకరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ▶▶ మాజీ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సంయుక్త కార్యదర్శి సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ ఎన్నికల డ్రామాగా కనపడుతుందని, దీంతో ప్రజల అయోమయంలో ఉన్నారని మాజీ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సంయుక్త కార్యదర్శి సాధ మల్లారెడ్డి అన్నారు.

శుక్రవారం మల్లారెడ్డి పత్రిక ప్రకటనలో తెలుపుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో దరఖాస్తులు స్వీకరించడమే తప్ప ప్రజలకు చేసిందేమి లేదని, ఎన్ని సార్లు దరఖాస్తులు ఇవ్వాలని ప్రజలు విసిగిపోయారని అన్నారు. ఇది వరకు దరఖాస్తు చేసిన పత్రాలు ఎక్కడి వెళ్లాయని అడితే సమాధానం లేకపోవడం శోచనీయమన్నారు. క్షేత్ర స్థాయిలో సమాధానం చెప్పలేక అంత పైవాడి దయ అన్నట్లుగా అధికారులు అంటే ప్రజల సంగతేంటని ప్రశ్నించారు.

★ఎన్నికల డ్రామాతోనే హడావుడి: అధికారంలోకి వచ్చి 12 నెలలు పూర్తి చేసుకున్న స్థానిక ఎన్నికల నిర్వహించకపోవడం ప్రభుత్వం పనితీరు ఎలా ఉందో ప్రజలకు అర్థం అయిందన్నారు. రేషన్‌కార్డులు,ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుల ఎంపిక అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను కోరుతున్నామన్నారు. ప్రజల తరపున మాట్లాడే వారి కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ సమస్యలను సత్వరమే పరిష్కరించే స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎవరు లేక పోవడం ప్రజలకు జవాబుదారి తనంలో ఎవరు ఉంటారని ఆయన ప్రశ్నించారు. క్షేత్ర స్థాయిలో పథకాల పురోగతి దేవుడెరుగు, స్థానిక పాలనను రాష్ట్ర రాజధాని నుంచే పాలన ఆశించడం మూర్ఖత్వం అవుతుందన్నారు. ★ సర్పంచ్‌ల ఫెండిగ్ బిల్లులు చెల్లించాలి: గ్రామాలల సర్పంచ్ పదవికాలం ఏడాది పూర్తి అవుతున్న సర్పంచ్‌ల ఫెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించాకే స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మాల్లారెడ్డి తెలిపారు.

# 20వ డివిజన్‌లో పార్క్ చుట్టూ 8 లక్షల నిధులతో ఫెన్సింగ్

▶▶ మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో కంచె ఏర్పాటు ▶▶ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 24): న్యూ గాయత్రి నగర్ 20వ డివిజన్లోని పార్క్ ఫిన్సింగ్ కు 8 లక్షల నిధులతో ఏర్పాటు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో న్యూ గాయత్రి నగర్ పార్క్ చుట్టూ ఫిన్సింగ్ కు జనరల్ నిధులు 8లక్షల మంజూరు చేసిన రాష్ట్ర మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మీర్పేట్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ సహకారంతో ఈ కంచ ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ తెలిపారు. కాలనీవాసులు తరపున సహకరించిన అధికారులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు మద్ది సబిత రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, వీర రాజు, పాండయా, రామకృష్ణ, కోటేశ్వరరావు, నాలిణి , సునంద,మాలతీ, ప్రభాకర్ రెడ్డి, సిరావుడెన్, సత్యనారాయణ రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెలగూడ ముదిరాజ్ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

★కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు విచ్చేసిన అతిధులకు స్వాగతం ★నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 24): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో భాగంగా జిల్లెలగూడలో 40వ డివిజన్లు ముదిరాజ్ భువన శంకుస్థాపనకు విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డికి ముదిరాజ్ కుల బంధుమిత్రులు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముదిరాజు సంఘం అధ్యక్షులు పునకరం శివశంకర్, జిల్లెల గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అలగోని కుమార్ వారితో పాటు ముదిరాజు కమిటీ సభ్యులందరూ విచ్చేసిన అతిధులకు ఘన స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గడ్డమీద లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ దయానంద ముదిరాజ్, బండ్ల



అంజన్ కుమార్ ముదిరాజ్, రాధాకృష్ణ ముదిరాజ్, సాయం శ్రీకాంత్ ముదిరాజ్, మేకల కృష్ణ ముదిరాజ్, పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరెళ్లను మున్సిపల్‌లో కలుపొద్దు

-ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందించిన గ్రామస్తులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 24) ःచేవెళ్ల మున్సిపాలిటీలో ఊరెళ్ల గ్రామాన్ని కలుపొద్దని శుక్రవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున్న ర్యాలీగా వస్తుండడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. తమను అడ్డుకోమని పోలీసులకు చెప్పింది గ్రామ మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ ఎంపీటీసీ కర్నె శివప్రసాద్‌లే అని గ్రామస్థులు ఆరోపించారు. ఊరెళ్లను మున్సిపల్‌లో కలపడం గ్రామస్థులకు ఎవరికి ఇష్టం లేదని, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు మున్సిపల్‌లో కలపాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడం ఎంతవరకు న్యాయమని గ్రామస్థులు మండిపడ్డారు. పోలీసుల అనుమతితో చేవెళ్ల ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామస్థులు, నాయకులు రోడ్డుపై బైఠాయించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకోనడంతో సీఐ భూపాల్‌శ్రీధర్, ఎస్సై సంతోష్‌రెడ్డిలు గ్రామస్థులను పోలీస్‌స్టేషన్ కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈకార్యక్రమంలో యువకులు మహమ్మద్ అసిఫ్, కావలి కరుణాకర్, బాయికాడి రాములు, బండ్ల భాస్కర్, మంగలి జంగయ్య, 60మంది నుండి 70మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 24) : మండల పరిదిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త శానామోని సంతోష్ మాతృమూర్తి శానమోని రాజమ్మ శుక్రవారం మృతి చెందింది. రాజమ్మ మృతి విషయం తెలుసుకున్న ఆచారి సేవ సమితి సభ్యులు బాదిత కుటుంబాన్ని పరమార్శించి వారికి మనోధైర్యాన్ని అందిస్తు తమ వంతు సహకారంగా రూ 3500రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రధన మాజీ సర్పంచ్ బక్కి కుమార్, మెదక్ పల్లి బిజెపి నాయకులు మల్లేష్ , నరేందర్, పర్వాతాలు, శ్రీను, జి శ్రీను, ఎం శ్రీను, టి మల్లేష్ , టి ప్రవీణ్, సాయి కుమార్, విష్ణు, లక్ష్మి నారాయణ, మహేష్ , నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలికలు రేపటి కుటుంబాలకు వెలుగు

మహేశ్వరం సీడీపీవో శాంతిశ్రీ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): నేటి బాలికలే రేపటి కుటుంబాలకు వెలుగులని మహేశ్వరం సెక్టార్ సీడీపీవో శాంతి శ్రీ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని 'బేటి బచావో బేటి పడావో' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కందుకూరులోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సీడీపీవో ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బాలికల హక్కులు, సమానత్వం, విద్య ప్రాముఖ్యతను వివరించారు. డీవీ కౌన్సిల ర్ అనిత మాట్లాడుతూ... బాల్య వివాహాలు ఎందుకు నేరమో వాటివల్ల పిల్లల భవిష్యత్, విద్య,ఆరోగ్యం పై పడే ప్రభావం గురించి బాలికలకు వివరించారు. ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్టు ఎన్,శ్రీకాంత్ మాట్లాడుతూ... యువత సోషల్ మీడియా వాడకంలో సైబర్ నేరాలు, నివారించడానికి తీసుకోవాల్సి జాగ్రత్తలు వివరించారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభావంతులైన బాలికలకు బహుమతులు అందించారు. జీఎంఆర్ సంస్థ సమాజిక బాధ్యతగా సానిటరీ న్యాప్కిన్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, సూపర్ వైజర్లు ఇందిర, సబిత, శ్రీలత, రాచులూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉరుకురికి కట్టింద్రు... ఉత్తగానే పెట్టింద్రు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :** గ్రామాల స్వయం సమృద్ధి సాధించాలనే సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృఢ సంకల్పంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ఆరోగ్యం పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమిస్తూ మరోపక్క గ్రామ పంచాయతీల ఆదాయం పెంపొందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామాలలోని చెత్తను సేకరించి షెడ్లలో తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి కంపోస్ట్ ఎరువులను తయారు చేయాలని కంపోస్టు షెడ్లను నిర్మించారు. వీటి నిర్మాణానికి లక్షలాది రూపాయలు కేటాయించి కంపోస్టు షెడ్లను నిర్మించినా వాటిని వినియోగించకపోవడంతో అవి అలంకారప్రాయంగా మిగిలిపోతున్నాయి. దీంతో జూదరులకు తాగుబోతుల కు నిలయంగా మారుతున్నాయి. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లలో సేకరించిన చెత్తను ఊరు బయట ఖాళీ ప్రదేశాల్లో వేసి కాల్చి వేస్తున్నారు. దీంతో గ్రామాల్లో సేకరించిన చెత్తలో వచ్చే ప్లాస్టిక్ బాటిల్లు ఖాళీ సీసాలు కాగితాలు వేరు చేసి చెత్తను కంపోస్టు చేసి ఎరువులను వేరుచేసి విక్రయించడంతో వచ్చే ఆదాయం గ్రామపంచాయతీలకు జమ చేయవలసి ఉన్నప్పటికీ ఇప్పటివరకు కంపోస్ట్ షెడ్యూల్లో అలాంటి పనులు ఏవి అమలుకావడం లేదు. కంపోస్ట్ ఎరువులను తయారు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**అక్కరకు రాకుండా పోతున్న క్రీడా మైదానాలు..:**

పల్లె ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన క్రీడామైదానాలు పనికిరాకుండా పోతున్నాయి. ప్రారంభం నుండి ఇప్పటివరకు వాటిలో సౌకర్యాలు కల్పించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ప్రతి ప్లే గ్రౌండ్లో షార్ట్పుట్, లాంగ్ జంప్, బ్యాట్మెంటన్, కబడ్డీలతో పాటు ఖోఖో, లాంగ్ జంప్, వాలీబాల్, రన్నింగ్ వాకింగ్ వంటి ఏర్పాట్లు చేయవలసి ఉండగా క్రీడా మైదానాలలో సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ భూములు దొరకకపోవడంతో అధికారులు గ్రామాలకు దూరంగా ఎక్కడపడితే అక్కడ స్థలాలను కేటాయించి దొరికిన కొద్ది స్థలంలోనే వీటిని ఏర్పాటు చేయడంతో అధికారుల పని అయిపోయినట్లు చేతులు దులుపుకున్నారు. దీంతో క్రీడా ప్రాంగాణాలు పనికిరాకుండా పోతున్నాయి.

**ఉపయోగంలో లేని వైకుంఠధామాలు..:**

గ్రామాలలో చనిపోయిన వారిని దహన సంస్కారాలకు ఇబ్బందులు కలగావద్దని ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించారు. కానీ అందుబాటులో లేకపోవడంతో అవి నిరూపయోగంగా దర్శనమిస్తున్నాయి. చాలా గ్రామాల్లో గ్రామాలకు దూరంగా ఉండడం సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులతో సొంత భూములలో తమ పూర్వీకుల గుర్తు కోసం పంట పొలాల్లో ఖననం చేసి సమాధులను నిర్మించుకుంటున్నారు. మరోపక్క సొంత భూములు లేని వారు అష్టకష్టాలు పడుతున్నారు.

**అలంకారప్రాయంగా రైతు వేదికలు..:**

రైతులకు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసి పంటల సాగు, మార్కెట్ పరిస్థితులు వ్యవసాయ విస్తీరణ వంటి వాటిపై అధికారులు రైతులకు సూచనలు అందించేందుకు నిర్మించిన రైతు వేదికలు అలంకారప్రాయంగా మారాయి. వాటిని వినియోగంలోకి తీసుకురాకుండాపోవడంతో అవి నిరూపయోగంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ఆయా క్లస్టర్ల వారిగా నిర్మించిన రైతు వేదికలకు తాళాలు వేసి ఉంటున్నాయి. కనీస సౌకర్యాలు లేకపోవడం వ్యవసాయ అధికారులు రాకపోవడంతో రైతు వేదికలు తాళాలతో మిగిలిపోతున్నాయి.




**పనికిరాకుండా పోతున్న ప్రకృతి వనాలు..:**

ప్రజలకు ఆహ్లాదకరమై వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం పల్లెలు పట్టణాల్లో పల్లె ప్రకృతివనాలను ఏర్పాటు చేసింది. కానీ ఎవరు పట్టించుకోకపోవడంతో వీటి పరిస్థితి అధ్వానంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వినియోగంలోకి రాకుండా పోతున్నాయి. పల్లె ప్రకృతి వనం మొక్కలు దెబ్బతినకుండా కంచెలు బోర్డులు ఏర్పాటు చేశారే తప్ప ఆ మొక్కలను బతికించుకునేందుకు నీళ్లు మాత్రం పోయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో పల్లె ప్రకృతివనాలు కనుమరుగవుతున్నాయి. వేసవికాలంలో చాలామంది సాయంత్రం సమయంలో హాల్లాదం కోసం ఊరు బయటకు రావడం జరుగుతుంది. వీటి నిర్వహణ సరిగ్గా లేకపోవడం వాటికి వేసిన తాళాలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా నాయకులు అధికారులు వీటిపై దృష్టి సారించి వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వారికీ 14 రోజుల రిమాండ్

**● జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి**

తాండూరు, మేజర్న్యూస్ (జనవరి 24)ః తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కల్గించిన వారికీ 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని విలమూన్ గ్రౌండ్ లో మొదటి గ్రూప్-ఎలో 1. విన్ను, 2. బి శ్రీకాంత్, 3. బి. టిల్లు అలియాస్ శ్రీధర్, 4. శ్రీకాంత్, 5. మల్లు, 6. కార్తీక్, 7. మనీ, 8. వంశీ, 9. మధు మరియు ఇంకొంతమంది, రెండవ గ్రూప్-ఎలో 1. శివప్రసాద్ , 2. కిరణ్, 3. శివప్రసాద్ నివాసం కందనెల్లి, 4. నిఖిల్, 5. ప్రమోద్, 6. సోమేశ్ మరియు ఇంకొంతమంది పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా చేతులతో కొట్టుకోనుచుండగా ఇట్టి గొడవ పై డైల్ -100 కాల్ రాగా బ్లూ కోల్ట్ కానిస్టేబుల్స్ సత్తార్ మరియు సాయి రాం లు వెళ్లి అట్టి గొడవను ఆపడానికి ప్రయత్నించుచుండగా, ఇంద్రానగర్ కు చెందిన ఇద్దరు



వ్యక్తులు 1. బాతుల శ్రీకాంత్ తండ్రి బాతుల శ్రీనివాస్, బాతుల టిల్లు శ్రీధర్ తండ్రి బతుల శ్రీనివాస్, వయస్సు:22 డటబ, నివాసం ఇంద్రనగర్లు పోలీసులతో దురుసుగా వ్యవహరించి వారి వీధులకు ఆటంకం కలిగించారు. ఈ విషయంలో తాండూరు పోలీస్ స్టేషన్ నందు నిన్న కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో శుక్రరరాం ఇట్టి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా వారికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ జైలుకు పంపించడం జరిగిందన్నారు. ఎవరైనా వ్యక్తులు పోలీస్ విధులకు ఆటంకం కలిగించినట్లు అయితే వారిపై చట్ట రీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# త్వరలోనే బీసీ సంఘం నూతన కమిటీలను నియమిస్తాం...

**● చురుకుగా పాల్గొనే వారికి పదవులు ఇవ్వాలని ఆర్. కృష్ణయ్య ఆదేశం ● మహిళలు, యువకులు, ఉత్సాహవంతులు ముందుకు రావాలి**

**● జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ వెల్లడి**

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 24)ః హైదరాబాద్ బీసీ భవన్లో వికారాబాద్ జిల్లా బీసీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు పాల్గొన్నారు ఈ సమావేశంలో తాండూర్ నియోజకవర్గంలో అన్ని విభాగాల్లో కమిటీలను నియమించాలని ఆర్ కృష్ణయ్య గారు తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు చురుకుగా బిసి సంఘం ఉద్యమాల్లో పాలుపంచుకునే వారికి ప్రాధాన్యతని కల్పించాలని రాజ్ కుమార్ కు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరిగి లాల్ కృష్ణ ప్రసాద్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూలపల్లి అంజి, వికారాబాద్ జిల్లా నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

రవీందర్, నిఖిల్, కృష్ణ, పరశురాం, అమర్, వెంకటయ్య, సత్యం, వెంకన్న సాయి, కళ్యాణ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత దారుణ హత్య



మీడియా వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి...

**ప్రత్యేక బృందాలుగా సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు :** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునీరాబాద్ గ్రామ శివారులో హత్య చేసిన నిందితులను గుర్తించడానికి ప్రత్యేక బృందాలుగా సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**ఆ ముగ్గురు ఎవరు :** హత్యకు గురైన వివాహిత కుడి చేతిపై తెలుగులో శ్రీకాంత్, ఇంగ్లీషులో రోహిత్, ఎడమ చేతిపై ఇంగ్లీషులో నరేంద్ర అనే పేర్లు టాటూల రూపంలో ఉన్న పేరు గల వారు ఎవరు...? హత్యకు గురైన వివాహిత మునీరాబాద్కి ఎలా వచ్చింది...? ఎవరితో వచ్చింది...? హత్యకు గురైన వివాహిత ఎవరు అని మండల ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు.

# కలెక్టరేట్లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ఆబులెన్స్ ప్రారంభంలో...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (జనవరి 24)ః కలెక్టరేట్లో 35 కంప్యూటర్లతో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) ల్యాబ్ జిల్లా శిక్షణ కేంద్రాన్ని, నాలుగవ తరగతి క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నిర్వహించే స్టేషనరీ జిరాక్స్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు. అదేవిధంగాడిఆర్డిఓ సహకార ఇందిరమ్మ మహిళ శక్తి మన దుకాణం క్యాంటిన్ ను స్పీకర్ ప్రారంభోత్సవ గావించారు. జిల్లా కలెక్టరేట్ లో కోటక్ మహీంద్రా బ్యాంక్, వికారాబాద్ బ్రాంచ్ సహకారంతో అందించిన రెండు నూతన అంబులెన్స్ సేవలను స్పీకర్ ప్రారంభించారు. కలెక్టరేట్ ఆవరణలో ఎస్బిహెచ్ ఏటీఎంను స్పీకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, ఎస్.బి.ఐ. బ్రాంచ్ మేనేజర్ పద్మజ, మెయిన్ బ్రాంచ్ మేనేజర్ విట్టల్, ఎల్డిఎం బి.యాదగిరి, ఈడీఎం సయ్యద్ మహమూద్ ఆలీ, కోటక్ మహేంద్ర బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర గౌడ్, ఏరియా హెడ్ ప్రశాంత్ కుమార్, ప్రభుత్వ బిజినెస్ హెడ్లు సుబ్రహ్మణ్యం, శ్యామల ఘంటసాల లు పాల్గొన్నారు.



జిల్లా శిక్షన కేంద్రం....



ఏటీఎం ప్రారంభం లో...

# జేపి దర్గాలో నాగరి ప్రీతమ్ ప్రత్యేక ప్రార్ధనలు



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 24): మండల పరిధిలోని జహంగీర్ పీర్ దర్గాలో శుక్రవారం ఎస్సీ కార్పోరేషన్ చైర్మెన్ నాగరి ప్రీతమ్ ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. ద ర్గాకు వచ్చిన ఎస్సి కార్పోరేషన్ చేర్మెన్ నాగరి ప్రీతమ్‌ను నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు కర్రోళ్ళ సురేందర్ శాలువాతో సన్మానించి బాబా దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ప్రీతమ్ మాట్లాడుతూ జహంగీర్ పీర్ బాబా దయ వల్ల రాష్ట్రం లోని ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ తాలుకా ఉపాధ్యక్షులు నేదునూరి శ్రీను, పలు మండలాల అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్, ఉమ్మెంతాల అనంతయ్య, కోస్గి యాదగిరి, రవి కుమార్, నాగి సాయిలు, ఎర్రోళ్ల జగన్, అనిల్, నరేందర్, సీనియర్ నాయకులు కొమ్ము కృష్ణ, ఆగిరు రవి కుమార్ గుప్త, జితేందర్ రెడ్డి, ప్రభు, జాంగారి రవి, మాజీ సర్పంచ్ స్వామి, జెనిగ శివ, రాజేందర్ పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో సిసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

**- మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో రూపాయలు14.70 లక్షలతో సి సీ రోడ్లు - చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్**







శంకర్పల్లి మేజర్ న్యూస్ (జనవరి 24) రంగారెడ్డి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కన్నా శంకరపల్లి మున్సిపాలిటీ ఈ ఐదు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం రోజున మున్సిపల్ పరిధిలోని రూపాయలు 14.70 లక్షలతో పూర్తి చేసిన సిసి రోడ్లను, వర్షపు నీటి కాలువను ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి శంకర్పల్లి మున్సిపల్ ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీ ని ఎంతో అభివృద్ధి పథకంలో నడిపినందుకు చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ప్రతి వార్డులో దాదాపు సిసి రోడ్లు మరియు అండర్ డ్రైనేజీలు పూర్తి చేశారని అన్నారు. విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శంకరపల్లి మున్సిపల్ అభివృద్ధికి ఎల్లప్పుడు ఎన్నో నిధులు ఇచ్చి, సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కాలే యాదయ్యకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు ప్రతివార్డులో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు, వీధి దీపాలు దాదాపుగా పూర్తిచేశామని తెలిపారు. రాము శంకర్పల్లి అభివృద్ధి చెందడానికి తమతో కలిసి సహాయ సహకారాలు అందించిన ప్రతి కౌన్సిలర్ కు, మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వెంకటరామిరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, లక్ష్మమ్మ రాంరెడ్డి, రాధా బాలకృష్ణ, లావణ్య శ్రీనివాస్ రెడ్డి, వాణి ప్రకాష్ గుప్తా, చంద్రమౌళి, శ్రీనాథ్ గౌడ్, గోపాల్, అశోక్, సంతోష్,కో ఆప్షన్ సభ్యులు రజిని శ్రీనివాస్, షబానా బేగం,మహమూద్, వెంకటరెడ్డి, , నాయకులు గోపాల్ రెడ్డి, కాశెట్టి మోహన్, శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

★ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు ★బడంగ్పేట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ ప్రసాద్




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 24): బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వివిధ పోటీలు విద్యార్థులకు నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ దావుత్ ఖాన్ గూడ లోనున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ ఓటర్ డే ( నేషనల్ గర్ల్ డే) అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ డబ్ల్యు ఈ సి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నీ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదేవిధంగా పాల్గొన్న వారికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యూనిట్ కోఆర్డినేటర్ వెంకటరెడ్డి ఇంగ్లీష్ అధ్యాపకురాలు డాక్టర్ జ్యోతి, మ్యాథ్స్ అధ్యాపకురాలు రేవతి,మాథ్స్ అధ్యాపకులు నరసింహారాజు, బోటనీ అధ్యాపకులు రామరాజు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ ఓటర్డె మహిళ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు అందరూ ఓటర్ ఐడి ఎంటర్ చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమార్ మాట్లాడుతూ...ఓటర్ కు అర్హులైన వారందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ వెంకటరెడ్డి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ... ఓటు హక్కు గురించి విద్యార్థులు ప్రతి గ్రామంలో అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని ఇది ప్రజాస్వామ్యం మనగడకు దోహదం అవుతుందని అన్నారు. డాక్టర్ రేవతి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఇందుకు మిగతా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ జిరాక్స్ మిషన్‌లు అందజేత

మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 24)ః ప్రభుత్వ స్కూల్‌లో చదువుకునే విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ వీరరాజు అన్నారు. మనికొండ మున్సిపల్‌లోని మణికొండ జిల్లా ప్రజా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలకు ఐడిబిఐ బ్యాంక్ వారు 1లక్ష విలువ చేసే రెండు జిరాక్స్ మిషన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కౌన్సిలర్స్ రామక్రిష్ణారెడ్డి, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ వీరరాజు, కో అర్డినేటర్ విశ్వనాథ్ ప్రభు, అఖిలేష్, జై సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ధశరథ్‌నాయక్, నాయకులు సి.బీరప్ప, రవికాంత్‌రెడ్డి, రాజేశ్, బి. శ్రీరాములు, శ్రవణ్ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పాపన్న గౌడ్ విగ్రహ ఆరిష్కరణలో పాల్గొన్న విశ్వేశ్వర్‌రెడ్డి




మహేశ్వరం,మేజర్‌న్యూస్( జనవరి24): డబిల్ గూడలో శుక్రవారం సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ గౌడ్ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి విగ్రహ ఆవిష్కరణ మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి డబిల్ గూడ మాజీ సర్పంచ్ శంకర్ బిజెపి మండల అధ్యక్షులు యాధిష్ ,రఘుపతి గౌడ్ , పాండు గౌడ్ అల్వాల ఓం ప్రకాష్ గౌడ్ అల్వాల వెంకటేశ్ గౌడ్ అల్వాల బాలకృష్ణ గౌడ్ అల్వాల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్**




కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 24 ): ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను పాటించాలని షాద్‌నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి కేజీబివి పాఠశాలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ... ప్రతి రోజు వహానాలపై ప్రయాణిస్తున్న బాటసారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలను గూర్చి తెలియజెప్పాలని సూచించారు. పాఠశాలకు వెళ్ళేటప్పుడు విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు నిబందనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటనను విజయవంతం చేయాలి



**మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): మహేశ్వరం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేయనున్న బీ.సీ సంక్షేమ,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరతో ఎస్‌డీఎఫ్ 10 కోట్ల ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరుతో శనివారం నియోజకవర్గంలోని ఆర్.కె పురం,బడంగ్‌పేట్, మీర్‌పేట్, జిల్లెలగూడ, అల్మాస్‌గూడ, జల్‌పల్లి, మహేశ్వరంతో పాటు కందుకూరు మండలంలో మధ్యాహ్నం 1 గంటలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని జంగారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలో ప్రజాప్రతనిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించిన కార్పొరేటర్ ఆసియాఖాజా



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని జన్నారం కాలనీ బ్లాక్ నెంబర్ 4, భవానీనగర్ కాలనీ, పిరంచెరువు బీసీ గ్రేవ్‌యార్డ్ దగ్గర హై మాస్ట్ లైట్లను కార్పొరేటర్ ఆసియాఖాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. 14 వ వార్డులో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రజాక్, సయ్యద్ ఖాజా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా బోడుప్పల్ 15వ డివిజన్...

● సుమారు 4 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం ● ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ ● డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం ● కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం.

మేడిపల్లి, మేజర్ న్యూస్(జనవరి 24)ః అభివృద్ధిలో అగ్రగామిగా బోడుప్పల్ 15వ డివిజన్ తీర్చిదిద్దుతామని నగర 15 వ డివిజన్ కార్పొరేటర్ కొత్తదుర్గమ్మ పాండు గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కొత్తదుర్గమ్మ పాండు గౌడ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... 15వ డివిజన్ ప్రజల ఆకాంక్షల మేరకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా




మాట్లాడుతున్న కార్పొరేటర్.

నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి సౌకర్యాలు లేని 15 డివిజన్ నేడు అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ నేడు ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతూ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సారథ్యంలో సుమారు 4కోట్లకు పైగా నిధులతో డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి పైప్లైన్లు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని అన్నారు.

అనంతరం కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే కాలంలో 15వ డివిజన్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, భవిష్యత్తులో డివిజన్ ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ తమపై ఉండాలని అన్నారు. మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పాలకవర్గ సభ్యులకు కాంగ్రెస్ శ్రేణులకు డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, మున్సిపల్ అధికారులు వివిధ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాల పట్ల జర భద్రం

● చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే బాధ్యత మీదే...
● రోడ్డు భద్రత విద్యపై అవగాహన
● సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై మధుసూదన్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 24)ః మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని చన్గోముల్ గ్రామంలో స్థానిక ఎస్సై మధుసూదన్ రెడ్డితో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా వాహన దారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ప్రతి ఒక్కరూ ఎలిమెంట్ కచ్చితంగా ధరించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ పలు అంశాలపై ప్రజలకు సూచనలు సలహాలు చేశారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లో 18-40 ఏళ్ల లోపు వాళ్లే ప్రమాదాల గురవు తున్నట్లు తెలిపారు. మద్యానికి బానిసై మీ బతుకులు పాడు చేసుకుంటారు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటారు ఆలోచించండి అని సూచించారు. అత్యవసరమైతే 100 డయల్ చేయాలని, నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్సై జ్యోతిక, సొసైటీ వైస్ చైర్మన్ వీరయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ లింగప్ప ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి గౌడ్, సుధాకర్ గౌడ్, గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

● రేషన్ కార్డులు జారీ అనేది నిరంతరం ప్రక్రియ
● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
● నవల్గా,కొర్విచెడ్ గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

బషీరాబాద్,మేజర్‌న్యూస్(జనవరి24): సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. బషీరాబాద్ మండలం పరిధిలోని నవల్గా,కొర్విచేడ్ గ్రామాలలో ప్రజాపాలనలో కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలతో, నాయకులతో కలిసి ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ......పదేళ్ళ తర్వాత పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుందన్నారు. ప్రజల అవసరాలను బట్టి కాంగ్రెస్ పాలన నడుస్తుందనని తెలిపారు. పదేళ్లలో రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వని ఘనత గత ప్రభుత్వానిదేనని, సామాన్య ప్రజలకు నిత్యావసరమైన రేషన్, ఇండ్లు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతోనే అర్హులైన వారికి సంక్షేమ పథకాలు చేరాలనే ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతరం ప్రక్రియ అని, మేము గెలిచిన వెంటనే బషీరాబాద్ మండలంకు అనుసంధానం చేసే అన్ని రోడ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. టెండర్లు కూడా పూర్తయ్యింది, త్వరలో పూర్తి స్థాయిలో పనులు ప్రారంభం అవుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి రాకేష్ మహారాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు శంకరప్ప, శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రవణ్, మాజీ సర్పంచ్ భీమప్ప, రాములు నాయక్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన గ్రామసభలో గందరగోళం



అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు.

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 24)ః పూడూర్ మండల పరిధిలోని చన్గోముల్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ రసబాసాగ మారింది. గ్రామ సభకు వచ్చిన ప్రజలు తాము దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో తమ పేర్లు లేవని అధికారులను నిలదీయడంతో గందరగోళం నెలకొంది. స్థానిక నాయకులు జోక్యం చేసుకొని పథకాలు అందరికీ అందేలా చూస్తామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. అయినా సభ కొద్దిసేపు గందరగోళం నెలకొనడంతో స్థానిక ఎస్సై మధుసూదన్ రెడ్డి కల్పించుకొని గ్రామసభలో గందరగోళం సృష్టిస్తే పథకాలు వస్తాయా అని, ప్రజలకు అర్థమయ్యేలా నచ్చుజె చెప్పారు గ్రామసభలో చదివిన జాబితా తుది జాబితా కాదని ప్రజలు సమయమనం పాటించాలని తెలిపారు. అర్హత ఉండి గ్రామసభలో పేరు లేని వారు పథకాల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు మహిళా, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి,
పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ

బొంరాస్‌పేట్, జనవరి 24 (మేజర్‌న్యూస్): అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూర్ అవుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ అన్నారు. శుక్రవారం బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట, బొంరాస్‌పేట్, నాందర్‌పూర్, కొత్తూర్ తదితర గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో పాటు మరో నాలుగు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ఈ నెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూర్ చేస్తుందని తెలిపారు. గ్రామ సభల్లో జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందరాదని, దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సిములు నాయుడు, రాంగోపాల్‌రెడ్డి, హాజీబాబా, రమణారెడ్డి, బాబుమీయ, దశరథ్ యాదవ్, అశోక్, మల్లేశం నాయుడు, సత్తయ్య, చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సిద్దు, ప్రత్యేకాధికారి రాఘవేందర్, ఆదినారాయణ, జ్యోతి పాల్గొన్నారు.



# రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

బొంరాస్‌పేట్, జనవరి 24 (మేజర్‌న్యూస్): జనవరి 1, 2025 వరకు కొత్త పట్టాపాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి తులసి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రైతు బంధు సహాయం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన రైతులు పట్టా పాసుబుక్, ఆధార్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్‌లను దరఖాస్తు ఫారానికి జత చేసి బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారుల దగ్గర నమోదు చేసుకోవాలని తెలిపారు.

# ప్రజాపాలన గ్రామ సభల్లో గందరగోళం

- నిరసనలతో హెూరెత్తిన సభలు
- ప్రజలకు సర్దిచెప్పలేక పోతున్న అధికారులు





శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 24) : కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను ప్రకటించే ప్రజాపాలన గ్రామ సభలు శంషాబాద్ వ్యాప్తంగా గందరగోళంగా మారాయి. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు ప్రభుత్వం నిరసనలు నిలదీతలతోనే ప్రారంభమైనాయి. అధికారులు ప్రకటిస్తున్న జాబితాల్లో అనర్హులే ఎక్కువగా ఉండటం, నిజాయితీగా పారదర్శకంగా పేదల పేర్లు జాబితాల్లో లేకపోవటంతో... గ్రామ సభల్లో ఆందోళనలు, నిరసనలు ఎదురయ్యాయి. స్థానిక ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలకు అర్హులను ప్రకటించి లబ్ధిపొందాలనే ఉద్యేశ్యంతో నిర్వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. శంషాబాద్ మండలంలో నర్కూడ, పెద్దషాపూర్, పాల్మాకుల, పెద్దతూప్ర తదితర గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేయవలచిన రైతు భరోసా, జనరా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాలకు ఆర్హులుగా గుర్తించిన లబ్దిదారుల పేర్లను గ్రామ పంచాయితీల్లో ప్రకటించింది అయితే ఈజాబితాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పేర్లు, గ్రామాల్లో చిన్న చితక నాయకుల పేర్లే ఉన్నాయనీ నిజనమైన ఆర్హుల పేర్లు జాబితాల్లో లేవని ప్రజాపాలన గ్రామ సభల్లో గందరగోళం నెలకొంది. గ్రామ పంచాయితీల్లో ప్రకటించిన జాబితాల్లో తమ పేర్లు చూసుకునేందుకు గ్రామ సభలకు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలకు జాబితాలో తమ పేర్లు లేకపోవటంతో అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హుల పేర్లు గ్రామ జాబితాల్లో ఎందుకు రాలేదో చెప్పాలని అధికారులను నిలదీశారు. జాబితాల్లో పేర్లు రాని వాళ్లు మళ్లీ దరఖాస్తులు చేయాలని, మరో జాబితా ప్రకటిస్తామని అధికారులు సూచిస్తున్నప్పటికి ప్రజలు నమ్మటం లేదన్నారు. అధికారులు ప్రజల నుంచి వస్తున్న నిరసన వ్యతిరేకల మధ్యన సభలను అర్ధాంతరంగా ముగించుకొని వెళ్ళిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తీవ్రమైన నిరసన వ్యతిరేకతలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇలాంటి తైలాలు చూపి ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందని ప్రజలు అంటున్నారు.

## ఫ్యూచర్ సీటీ రోడ్డు భూ నిర్వాతులకు న్యాయం చేయాలి

### సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): ఫ్యూచర్ సీటీ రోడ్డు భూనిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్యలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో భూ బాధితుల సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు రైతులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన ఆర్డీవోకు వినతిపత్రం అందించారు.

## మంద కృష్ణ మాదిగ పర్యటను విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయంవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు కోరారు. ఈ నెల 28 మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించే వేయి గొంతులు లక్ష దప్పుల సన్నాహక సమావేశానికి విచ్చేస్తున్నారని కార్యక్రమానికి విజయవంతం చేయాలని శుక్రవారం గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణ,మంద సాయిలు, మస్కు బాబు, నర్సింహ, జంగయ్య, జి.కృష్ణ, పెద్ద రామయ్య, కృష్ణ, సురేష్, బాబయయ, కృష్ణయ్య, బాల్‌రాజ్, రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 24): తుక్కుగూడ మున్సిపాలిటీ పదో వార్డులో శుక్రవారం ఐదు 5 లక్షల రూపాయాలతో సిసి రోడ్డు రెండు2 లక్షల రూపాయాలతో డ్రైనేజీ పనులను కౌన్సిలర్ బాదావత్ రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ...తుక్కుగూడ మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి నేను చేస్తానని తెలిపారు. పదవిలో ఉన్న లేకున్న ప్రజలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో మంజూరైన సిసి రోడ్డు పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్మెన్ నరేందర్‌కు కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, పద్మ స్టిఫెన్‌లు వినతి పత్రం అందించారు. శుక్రవారం మున్సిపల్ సమావేశం నేపథ్యంలో క్రిష్టియన్ కాలనీలలో లక్ష రూపాయల నిదులతో మంజూరైన సిసి రోడ్డును టెండర్ ద్వారా దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయకుండా టెండర్‌ను రద్దు చేసుకున్నట్లు వారు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఆ తరువాత మరో కాంట్రాక్టర్ పనులు చేస్తానని చెప్పి కాలయాపన చేశాడే గాని సిసి రోడ్డు వేయలేదని, ఇలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు కాలనీలో త్వర గా సిసి రోడ్డు ఏర్పాటు అయ్యే విదంగా చూడాలని కోరారు.

## అనారోగ్యంతో కొనింటి శ్రీదర్ మృతి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 24) : ప్రతి నిత్యం ప్రజలతో అప్యాయతగా నడుచుకునే వ్యక్తి ముట్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొనింటి శ్రీదర్ హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో గత మూడు రోజుల నుండి లివర్ సమస్యతో బాదపడుతూ అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కేరళ మున్నార్ కోఆపరేటివ్ సొసైటీ పనితీరు అద్భుతం

★ డిసిసిబి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ★ డైరెక్టర్, పిఏసిఎస్ ఛైర్మన్ వెంకటేష్ గుప్తా



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 24) కేరళ రాష్ట్రంలోని మున్నార్ కో-ఆపరేటివ్ సొసైటీ పనితీరు అద్భుతంగా ఉందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్, ఆమనగల్లు పిఏసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా లు చెప్పారు. పాలకవర్గం విజ్ఞాన యాత్రలో భాగంగా డిసిసిబి ఆధ్వర్యంలో జిల్లాలోని డిసిసిబి పాలకవర్గం, పిఏసిఎస్ ఛైర్మన్లు కేరళ రాష్ట్రంలోని పిఏసిఎస్ ల పనితీరును పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మున్నార్ సొసైటీ పనితీరును వారు పరిశీలించి సొసైటీ ద్వారా అందిస్తున్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీలో రైతులకు అత్యధికంగా 73 కోట్ల రుణాలు అందజేయడమే కాక 75 కోట్ల ఫిక్స్ డిపాజిట్లు జమ చేశారని, కార్మికులకు వ్యక్తిగత రుణ సదుపాయం, క్యాష్ క్రెడిట్ లు అందిస్తున్నట్లు సొసైటీ సీఈవో రాణి తెలిపారు. కేరళలో ప్రధానంగా అల్లం, మిరియాలు, కొబ్బరి ఉపాధి అవకాశాలకు రైతుల పొలాలను మాడిగేడ్ చేసుకుని విలువలో 40% రుణాలు అందిస్తున్నట్లు ఆయన వివరించినట్లు వారు తెలిపారు. ఈ పాలసీని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అమలు చేసేందుకు కృషి చేయనున్నట్లు వారు చెప్పారు. యాత్రలో జిల్లా పిఏసిఎస్ ల ఫోరం అధ్యక్షులు పోతుల మధుసూదన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు, పిఏసిఎస్ ఛైర్మన్లు పాల్గొన్నారు.

## వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానము



తలకొండపల్లి, మజర్‌న్యూస్ (జనవరి 24) : మండల పరిదిలోని వెల్జాల్ గ్రామ సమీపంలోని దేవుని గుట్టపై వెలసిన స్వయం భూ శ్రీ వేదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 7, 8, 9, తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. శ్రీ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డికి బ్రహ్మోత్సవాలకూ రావాల్సిందిగా నాగర్ కర్నూల్ క్యాంపు కార్యాలయంలోఆహ్వాన పత్రిక అందజేసినట్లు ఆలయ ధర్మకర్త జి శ్రీనివాస్ మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, నాయకులు, బి నర్సింహులు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఎంఏ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి మహేందర్ సస్పెండ్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 24): పలు అక్రమాల ఆరోపణలు, నేర చరిత్ర నేపథ్యంలో ఇటీవల అరెస్టు అయి రిమాండ్‌కు వెల్లిన కాంగ్రెస్ నాయకుడు వసుపుల మహేందర్ గౌడ్‌పై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది. ఇందుకు సంబందించి శుక్రవారం కొత్తూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జాండ్లగూడెం సుదర్శన్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి ముఖ్య నాయకులతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీకి చెడ్డపేరు తెచ్చే విదంగా మహేందర్ వ్యవ హార శైలి ఉండటంతో పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఓ మహిళను నమ్మించి మోసం చేసిన కేసులో మహేందర్ జైలుపాలయ్యాడు. ఈ విషయం పత్రికల్లో ప్రధానంగా పార్టీ నాయకుడంటూ ప్రచారం కావడం, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎంతో మందిని మోసం చేశాడనే ఆరోపణలు వెల్లడయ్యాయి. దీంతో పాటు మహేందర్ బాదితులు ఒక్కోక్కరుగా పోలీసులను ఆశ్రయిస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోళ్ళ సురేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, నాయకులు చింత సాయి, తేజేశ్వర్, రాజు, పాశం కృష్ణ, జెనిగ శివ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

● ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి ● కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం : ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి ● రూ. ఆరు కోట్ల నలభై లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం ● అభివృద్ధి పనులను ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి ● అభివృద్ధి పనులను ప్రారంభంలో పాల్గొన్న ఈటల రాజేందర్, చామకూర మల్లారెడ్డి





**మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో రూ.ఆరు కోట్ల నలభై లక్షల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, మాజీమంత్రి కార్మిక శాఖ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డితో కలిసి గుండ్లపోచంపల్లి, మైసమ్మగూడ, కండ్లకోయలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని, మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఏ నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అధికారం అప్పగించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం చైర్మన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్ రెడ్డి, గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కమిషనర్ స్వామి నాయక్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహులు, గుండ్ల పోచంపల్లి వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షురాలు జేకే శైలజహరినాథ్, గుండ్లపోచంపల్లి పురపాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,12వ వార్డు కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, కౌన్సిలర్లు మారేపల్లి సుధాకర్, హంస కృష్ణ గౌడ్, అమరం హేమంత్ రెడ్డి, బేరి బాలరాజు, దొడ్ల మల్లికార్జున్‌తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ప్రారంభమైంది...

● మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ● స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కవు ● బషీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) వెల్లడి



బషీరాబాద్,మేజర్‌న్యూస్(జనవరి 24):
అంతా మాయ....రానున్న స్థానిక సంస్థల( సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటిసి, మున్సిపల్) ఎన్నికల కోసం మళ్లీ హామీల ఆశల పల్లకిలో ఉంచి ఆగమాగం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు వస్తున్నారని బషీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వంద రోజులలో ఆరు గ్యారంటీలని 420 హామీలను అమలు చేస్తామని నమ్మ బలికిన వారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రైతు రుణమాఫీ, రైతుబంధు అని ఇతరత్రా అన్ని హామీలు అమలు చేస్తామని అదిగో ఇదిగో అంటూ ఊదరగొట్టిన వారు మళ్లీ మోసగించేందుకు వస్తున్నారన్నారు. ప్రజాపాలన, కులగనన సర్వేలు అంటూ అప్లికేషన్లు తీసుకుంటున్నారే తప్ప అమలు చేసే ఊసు మాత్రం కనిపించడం లేదన్నారు. మాయమాటాలతో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు దక్కవన్నారు.ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లాప్పుడు సిద్దంగా ఉంటుందని ఆయన తెలిపారు.

# సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

● సిపిఎం పార్టీ నాయకులు ఉప్పలి మల్కయ్య




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 24)ః మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పత్రిక ప్రకటన విడుదల చేసి ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ... ఉద్యమాల దిక్సూచి,పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఐఎం. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యలో కొట్టుమిట్టాడుతున్న అక్కడ ఆ ప్రజల పక్షాన నికరంగా నిలబడే పోరు కెరటం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు. కష్టజీవుల పార్టీ సిపిఎం తెలంగాణ నాలుగవ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణం జరుగుతున్నాయి. తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం తీరడం లేదు. కొలువులు రాక నిరుద్యోగ యువత ఎదురుచూపులు చూస్తోంది. కూలీలు అసంఘటితరంగా కార్మికుల బతుకులు దయనీయంగా ఉన్నాయి. కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం సిద్ధపడలేదు. వృత్తి దారులు సమస్యల ఊబిలో కురకు పోతున్నాయి.ఒకరేమిటి అన్ని రంగాల ప్రజల సంక్షోభంలో ఉన్నారు. నిరంకుశంగా పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారంటీలు, అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ గెలిపిస్తే ప్రభుత్వ మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు. పేదలు తలదాచుకోవడానికి జానుడు జాగలేక అల్లాడిపోతుంటే ఇండ్లు ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేసింది సిపిఎం. నేటికీ అనేక జిల్లాలో పోరాడుతున్నది. భూ పోరాటం నడిపింది. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని నిలదీసింది. నిర్వాసితులకు అండగా నిలిచింది. లగచర్లలో ప్రజల పక్షాన నిలిచి విజయం సాధించింది. గిరిజనులకు వెన్నుదన్నుగా నిలిచింది. పోడు సాగుదారు హక్కు పత్రాల సాధన పోరాటంలో అగ్రభాగాన నిలిచింది సిపిఎం. ఆదివాసుల అడవి హక్కులకై పోరాటం చేసింది.కార్మిక హక్కుల రక్షణ కోసం రైతాంగానికి ఇచ్చిన హామిలు అమలు కోసం, రైతన్నకి ఇచ్చిన హామిల అమలు కోసం,అందరికీ ఉచిత ఆరోగ్యాన్ని అందించే ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం, వ్యవసాయ కూలీల, ఆసనీగటిత రంగా కార్మికుల కనీస వేతనాల చట్టాల అమలు కోసం, ప్రజలను సమీకరించి ఉద్యమాల సారథి సిపిఎం నిలబడింది.కేంద్రంలో మోడీ సర్కార్ తన నూతన ఆర్థిక విధానాలు తీసుకువచ్చింది.రై తన్నలను ఇబ్బంది పెడతా ఉంది.కార్పొరేట్లకు ఊడిగం చేస్తుంది.మోడీ సర్కార్ అంబానీ ఆదానిలకు సర్కారుగా మారింది.ప్రజలను ఇక్కట్లు ఇబ్బందుల గురిచేస్తున్నారు. వికసిద్ భారత పేరుతో పేదలనే కాకుండా మధ్యతరగతి ఉద్యోగులు కూడా ఇబ్బందులకుగురవుతున్నారు దేశాన్ని అవినీతి పాలకులు కబలిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో సిపిఎం ప్రజా ఉద్యమాలను,మహాసభలను జయప్రదంగా నిర్వహిస్తున్నది. ప్రజా పోరాటాలను నిర్వహిద్దాం.మంచి భవిష్యత్తును భావితరాలకు అందిద్దాం. ప్రజల కోసం పోరాడే సిపిఎం పార్టీకి అండగా నిలుద్దాం.సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.ప్రజా ఉద్యమాలను బలపెతం చేయండి అని అన్నారు.

# కరెంట్ షాక్‌తో అగ్నిప్రమాదం

● రూ.40వేల నగదు... బట్టలు... వస్తువులు దగ్ధం
● గురువారం మేడ్చల్‌లో, శుక్రవారం కిష్టాపూర్‌లో...





మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 24) :మేడ్చల్ మండలంలో వరుస అగ్ని ప్రమాదాలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా రెండు రోజుల వ్యవధిలో మేడ్చల్, కిష్టాపూర్ లో అగ్ని ప్రమాదాలు జరిగి భారీ ఆస్తి నష్టం జరిగింది. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని నాల్గవ వార్డులో శుక్రవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. తుడుం నాగరాజు అనే వ్యక్తికి చెందిన ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మంటలు చెలరేగాయని, క్షణాల్లోనే మంటలు ఇల్లంతా వ్యాపించడంతో ఇంట్లో ఉన్న వస్తువులన్ని పూర్తిగా దగ్ధమయ్యాయని నాగరాజు తెలిపాడు. అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఇదిలా ఉంటే ఈ ప్రమాదంలో అల్మారిలో ఉన్న రూ.40వేల నగదు, బట్టలు, రిఫ్రిజిరేటర్, ఫ్యాన్ లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటల అదుపు చేశారు. మంటలు పక్క ఇళ్లలోకి విస్తరించకుండ ఫైర్ సిబ్బంది పెద్ద ఎత్తున కష్టపడి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే సంక్షేమ పథకాలు : ఎంపీవో వినూత్న



జాబితాను చదివి వినిపిస్తున్న పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 24)ః ప్రజా పాలన గ్రామసభల నిర్వహణలో భాగంగా శుక్రవారం శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలో గ్రామసభ జరిగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల వంటి పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ ప్రజలకు చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎంపీవో వినూత్న మాట్లాడుతూ... ఇది నిరంతర ప్రక్రియ. జాబితాలో పేరు లేనివారు గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి, అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాఘవ, కాంగ్రెస్ నాయకులు సరసం అశోక్ రెడ్డి, తుంకి రమేష్, లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖోఖో పోటీలు



ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట్, జనవరి 24 (మేజర్ న్యూస్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించారు. బాలుర సీనియర్స్ విభాగంలో పాఠశాలకు చెందిన 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు నవీన్, రాహుల్, శివప్రసాద్, జగన్, ఆర్యా, గణేశ్, సంతోష్, భాస్కర్, నిఖేష్ జట్టు ఫైనల్ పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు గోపాల్, నర్సిములు, శ్రీకాంత్, లక్ష్మీకాంత్‌రావు, బాకారం మల్లయ్య, ఏజాజ్ అహ్మద్ అభినందించారు. విద్యార్థులు చదువు,క్రీడల్లో రాణించాలని సూచించారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్

● అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

● ప్రభుత్వ ఛీఫ్ విప్ డాక్టర్ : పట్నం మహేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ మహేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 24)ః తెలంగాణలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శామీర్ పేట మండల కేంద్రంలో ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న ఆయన, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను వివరించారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, భూమిలేని రైతులకు నెలకు రూ.1000 ఆర్థిక సాయం వంటి పథకాలను ఈనెల 26వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ఇప్పటికే 4,104 మంది రైతులకు రూ.28 కోట్ల రుణమాఫీ జరిగింది. అదనంగా, ఘట్కేసర్, పూడూరు, దుండిగల్ సహకార సంఘాల సమస్యలను పరిష్కరించి మరో 2,000 మంది రైతులకు రుణమాఫీ కల్పించనున్నట్లు వెల్లడించారు. శామీర్ పేట మండలంలో 550 మంది రైతులకు రూ.4 కోట్ల రుణమాఫీ, శామీర్ పేట గ్రామానికి చెందిన 117 మంది రైతులకు రూ.78 లక్షల రుణమాఫీ అందించామని వివరించారు. ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, ఎంపీడీవో మమతా బాయి,తహశీల్దార్ యాదగిరి రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబ్, శామీర్ పేట మండల అధ్యక్షులు వైయస్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపిటిసిలు విలాసాగరం సుదర్శన్, మహేందర్ యాదవ్, సాయిబాబా, అశోక్, కంఠం కృష్ణారెడ్డి, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం

● పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 24)ః సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అగ్ర శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు.

# బాలికలను చిన్న చూపు చూడొద్దు...

● బాలికల చదువుకు తల్లిదండ్రులు పోత్సహించాలి ● పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప ● అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇబ్రహీంపూర్ గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప.

పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 24)ఃబాలికలను చిన్న చూపు చూడొద్దని బాలికల చదువులకు తల్లిదండ్రులు పోత్సహించాలని పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకుని అంకిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరిగి మండల పరిధిలోని ఇబ్రాహీంపూర్ గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.... బాలికలను వ్యత్యాసం లేకుండా చదివిస్తూ పెంచాలని సూచించారు. బాలికలు తమ కాళ్ళపై తాము నిలబడేంతవరకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. మెయింటనెన్స్ కేసులు ఎక్కువగా కొడుకులు చూడటం లేదని పట్టించుకోవడం లేదని కేసులు వస్తూ ఉంటాయని అదే విషయంలో ఎక్కడ కూడా ఆడవారు కేసులు వేసినట్లు రావడం లేదని తెలిపారు. ఆడపిల్లను భారం అనుకోవద్దన్నారు. ఇబ్రాహీం పూర్ గ్రామంలో సమావేశంలో మహిళను గౌరవిస్తూ పురుషులు మహిళలకు కుర్చీలు ఇచ్చి పురుషులు నిలబడటం మీరిచ్చే గౌరవం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ ప్రకాష్ కుమార్, లీగల్ హెడ్ కౌన్సిల్ గౌస్ పాషా, అడ్వకెట్లు శివారెడ్డి, వెంకటేష్, ఏం ఎల్ ఎస్ సి మోహన్, గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి, బాలయ్య, శ్రీనివాస రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే మొదటి ఎజెండా

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 24) :మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రజా పాలన మొదటి ఎజెండా అని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హునికి చేరాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన చివరి సాధారణ సమావేశానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్ రెడ్డి రాంరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ చేరాలని, దీనికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు. రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హులందరికీ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వచ్చే రెండు నెలల్లో మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయన్నారు. అనంతరం 50 కోట్ల రూపాయలతో వివిధ పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. త్వరలో మరో 50 కోట్ల పనులకు ప్రతిపాదన తయారు చేసి ఆమోదిస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో అభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

## యు.రమేశ్‌బాబు, అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు




కొడంగల్, జనవరి 24 (మేజర్‌న్యూస్): ఈ నెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించేందుకు 11 నెలల 18 రోజుల సమయం పట్టిందని, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ భారతదేశానికి దశ, దిశను నిర్ధేశించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని పాఠశాలలు, వీధుల్లో, వివిధ కార్యాలయాల దగ్గర గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా ఆవిష్కరణలో అంబేద్కర్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో సర్వసభ్య సమావేశం

● 63 కోట్ల రూపాయలతో కూడిన తీర్మానాన్ని అందరూ ఆమోదం



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 24): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ఎజెండా అంశాలు ఆర్వో వేణుగోపాల్ రెడ్డి సభ ముందు ప్రవేశ పెట్టారు. సుమారు 63 కోట్ల రూపాయలతో కూడిన అంశాల తీర్మానాన్ని సభ్యులందరూ సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ప్రజా అవసరాల దృష్ట్యా మౌలిక వసతులు కల్పించడం కోసం కార్పొరేషన్ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా విడుదల కానీ 89 కోట్ల రూపాయలు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బడంగ్పేట్ కార్పొరేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎజెండాలో నాదర్గుల్ మీదగా ఆదిభట్ల ఓఆర్ఆర్ కి వాహనాల రద్దీ పెరగడం అలాగే ఎక్కువ కాలనీలు నాదరుగుల్లో ఏర్పాటు కావడంతో రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని గత తీర్మానంలో కోటి 50 లక్షలు కేటాయించి సిసి రోడ్ల నిర్మాణం కోసం తీర్మానం చేసి ఉన్నామని అలాగే బాలాపూర్ చెరువులో డ్రైనేజీ నీరు కలవకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం కోసం సుమారు రెండు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. దేవతల గుట్ట రోడ్డు ఏ ఆర్ సి ఐ రోడ్డు నుండి సుల్తానాపూర్ వరకు రోడ్డు నిర్మాణం బాలాపూర్ పాత గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికి ఎంతో అభివృద్ధి చెందడం జరిగిందని అభివృద్ధికి సహకారాన్ని అందించిన కార్పొరేటర్లకు అన్ని పార్టీల నాయకులకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేషన్ కార్పొరేటర్లకు ఐదు సంవత్సరాల్లో చేసిన మంచి పనులను తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని శాలువాలతో ఘనంగా మేయర్ పలువుర్ల సత్కరించారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కమిషనర్ సరస్వతి, కార్పోరేటర్ల కోఆప్షన్ సభ్యులు, కార్పొరేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేఎంసీలో నెరవేరనున్న దశాబ్దాల కాలం నాటి కల

● ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య త్వరలో తీరనుంది ● తలపై గంగను పెట్టుకొని గుక్కెడు నీటికి తల్లడిల్లిన ప్రజలకు అందనున్న మంచినీరు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్ గౌడ్ భగీరథ ప్రయత్నం ఫలించింది. మరికొన్ని రోజుల్లో కార్పోరేషన్ ప్రజలకు హిమాయత్‌సాగర్ జలాశయం నుంచి నేరుగా మంచినీటి సరఫరా కానుంది. హిమాయత్‌సాగర్‌లో ఏర్పాటు చేస్తున్న ఫిల్టర్ గ్రిట్స్ పనులు పూర్తి అయ్యి హిమాయత్‌సాగర్ నుంచి ఫిల్టర్‌లకు వచ్చే నీరును ట్రయల్ రన్ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పదవి ఎక్కేటప్పుడు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకొని ఎనిమిది నెలల కాలంలో బీజేఎంసీ ప్రజలకు మంచినీటి అందించే కార్యక్రమాన్ని పూర్తి చేశామన్నారు. చిన్న చిన్న పైపు జాయింటింగ్స్‌లో చిన్న చిన్న పనులు ఉన్నాయని, వాటిని త్వరలోనే పూర్తి చేసి హిమాయత్‌సాగర్ నుంచి స్వచ్ఛమైన పరిశుభ్రమైన మంచినీటిని కార్పోరేషన్ ప్రజలకు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సహకరించిన చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, ఫహీం, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



ట్రయల్‌ను పరిశీలిస్తున్న మేయర్ దంపతులు

# విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి

● విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి ● ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలి ● మౌలిక సదుపాయాలు కావల్సి వస్తే తాము ముందుండి అందిస్తాం ● డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్



రవీందర్ గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న రవీందర్ గౌడ్.

తాండూరు రూరల్,మేజర్ న్యూస్(జనవరి 24): విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఎస్. రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో ఎంపీడీవో విశ్వప్రసాద్‌తో కలిసి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ కుమార్ శర్మను అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాలలో 1 నుంచి 7 తరగతులకు గాను 109 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరో ఇద్దరు విద్యావలంటీర్లు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తమ పాఠశాల చెట్టినాడు సిమెంటు కర్మాగారం, అల్ట్రాటెక్ సిమెంటు కర్మాగారం మల్కాపూర్ పరిధిలో ఉన్నందున తమకు సీసీఐ యాజమాన్యం నుంచి విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. సీసీఐ యాజమాన్యాలు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే తమ పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని, సమయానికి మాత్రం బస్సులు రావడం లేదని, దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.వెంటనే ఎస్.రవీందర్ గౌడ్ తాండూరు డిపో మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడి బస్సులు నడిపేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం రవీందర్ గౌడ్‌ను ఎంపీడీవో విశ్వప్రసాద్, ప్రత్యేకాధికారి సాయిప్రణీతలు సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాందాస్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు బాలకృష్ణ, లాలప్ప, రవి తదితరులున్నారు.

# పిల్లలలో ఎదుగుదల, వైకల్య లోపాలను గుర్తించే అంశాలపై శిక్షణ

● జిల్లా వైద్యాధికారి వెంకట రమణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 24)ః జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ ( మేధో వైకల్యం ఉన్న వ్యక్తుల సాధికారత కోసం జాతీయ సంస్థ) సికింద్రాబాద్ వారి సమన్వయంతో నేడు వికారాబాద్ డివిజన్ పరిధిలోని మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లకు 0 నుండి ఆరు సంవత్సరాల వయస్సు లోపు పిల్లలలో పెరుగుదల లోపము మరియు వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించడం గురించి మహావీర్ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రారంభించి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో ఎదుగుదల మరియు వైకల్య లోపాలను ఏ విధంగా గుర్తించాలనే అంశాలను శిక్షణలో శ్రద్ధగా విని తెలుసుకొని క్షేత్రస్థాయి లో అమలుపరచాలని సూచించారు. అనంతరం శిక్షణ ఇవ్వడానికి వచ్చిన డాక్టర్ ఋషికేశ్ దేశ్ పాండే మరియు డాక్టర్ గౌతమ్ రాజ్ చిన్నపిల్లలలో ఉండే పెరుగుదల లోపాలు, అంగవైకల్యం, ఆటిజం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, బుద్ధి మాంద్యం వంటి లోపాలను పిల్లలలో ప్రాథమిక దశలోనే గుర్తించి తగు వైద్య సహాయం అందించినట్లయితే వారు సాధారణ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేసిన వాళ్లమవుతామని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ శ్రీమతి ఉమా హారతి గారు సందర్శించి చిన్నపిల్లల్లో వచ్చే లోపాలను, వైకల్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు అనంతరంఔఓ లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లకు ఎర్లీ ఇంటర్వెన్షన్ కిట్ ను అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఆఓఊ డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్,డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఆఖఊఔ చండీశ్వరి, హెల్త్ ఎజుకేటర్ రజిత పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం...

● ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఎస్.రవీందర్ గౌడ్



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 24): ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఎస్. రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ తో కలిసి ఆయన తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొని ప్రసంగించారు. గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసాను అందిస్తామని అన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ జాబితాలో, రేషన్ కార్డులో పేర్లు రాని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంగెంకలాన్‌లో రైతు భరోసా 10, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 16, ఇందిరమ్మ ఇళ్లు 20దరఖాస్తులు అందాయి. చెంగోల్‌లో 276 అంతారంలో 157 దరఖాస్తులు వచ్చాయని, మండలంలో మొత్తం 544 దరఖాస్తులు వచ్చినట్లు తాండూరు ఎంపీడీవో విశ్వప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు సాయిప్రణీత్, ప్రతిభ, వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాందాస్, వడ్డె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు బాల కృష్ణ, లాలప్ప, రవి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధిలో పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది సేవలు మరువలేనివి

● పోచారం మున్సిపల్ కౌన్సిలర్ సామల శ్రీలత బుచ్చిరెడ్డి



కార్మికులను సిబ్బందిని శాలువాలతో సత్కరించి నూతన వస్త్రాలు అందించిన కౌన్సిలర్ సామల శ్రీలత బుచ్చిరెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 24) : వార్డు అభివృద్ధిలో పారిశుధ్య కార్మికులు, సిబ్బంది కృషి మరువలేనిదని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీలత బుచ్చిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు పోచారంలో శుక్రవారం పారిశుధ్య కార్మికులకు, ఇతర సిబ్బంది దాదాపు 50 మందికి శాలువాతో సత్కరించి నూతన వస్త్రాలు, కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 ఏళ్లు వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి, వార్డు పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు, సిబ్బంది సేవలు అభినందనీయమని గుర్తు చేశారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 24) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో సుమారు రూ.50లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిల్ ఐక్యతతో 5 ఏళ్ళు మున్సిపాలిటీని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. పదవి కాలం అయిపోయిన ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అయోధ్య, తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

● ప్రత్యేక అధికారిని, డిపిఓ జయసుధ



ధరఖాస్తులను స్వీకరిస్తున్న డిపిఓ జయసుధ

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 24)ః అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ప్రత్యేక అధికారిని డిపిఓ జయసుధ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవనోనిగూడ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని తెలిపారు అర్హత ఉండి గ్రామసభలో పేరు లేని వారు నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. ఎవరు ఆందోళన చెందొద్దని సూచించారు. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగానే అభ్యర్థుల ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దశరథ్, మాజీ వార్డ్ సభ్యులు కృష్ణయ్య, నర్సింలు, రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద నారాయణ, చిన్న నారాయణ, మల్లేష్, అంజయ్య, నర్సింలు, ప్రవీణ్, అనంతయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి24): బస్సు యాత్రలో భాగంగా మహేశ్వరం నియోజక వర్గ కేంద్రానికి చేరగానే స్థానిక ముదిరాజ్ కుల పెద్దలు స్థానిక నాయకులు స్వాగతం పలుకుతూ శుక్రవారం నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ నాయకులు భారీగా తరలి వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు.

డా.శివ ముదిరాజ్ నేతృత్వంలో చేస్తున్న బస్ యాత్రను బృందాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువకులనుద్దేశించి మాట్లాడారు.

ఆ తదనంతరం డా.శివ ముదిరాజ్ మాట్లడుతూ ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బిసి డి నుండి బిసి ఏ లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక వెనకబాటు తనం , రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు.తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి – వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది. ఃఇ కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది కానీ కార్పొరేషన్ కి అరకొర నిధులు కేటాయించడం జాతిని అవమానించడమేనని కాబట్టి సర్కార్ జనాభా ఎక్కువగా ఉన్న మా జాతికి 2000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని వేదిక మీద నుండి కోరడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. యాత్రకు సంఘీభావం తెలుపుతూ వచ్చిన కుల పెద్దలు కుమార్, శ్రీనివాస్, లింగం, రాజేందర్, శ్రీహరి , నరసింహ, రాకేష్ శివ కుమార్, శివ,జగదీష్ , గణేష్, కృష్ణ, జగన్, రమేష్, మహేష్ ముదిరాజ్‌కు వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బస్ యాత్రలో బ్రహ్మం ముదిరాజ్ , సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, సైదులు ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులే

### మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): అజ్ఞానం నుండి జ్ఞానం నడిపిస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే వారు ఉపాధ్యాయులే అని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. 2024 డీఎస్సీలో 20 సంవత్సరాల వయస్సులో ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన ఏ.భరత్ మండంలోని గుమ్మడవెల్లి ప్రాథమికోన్నత వచ్చిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... విద్యార్థులకు మంచి విద్యను బోధించి ఉత్తమంగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్ట గోపాల్, శ్రీధర్‌రెడ్డి,శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నరోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు ఎన్.శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, అశ్విని, అంగన్వాడి టీచర్లు శ్రీకాంత, జాంహగీర్ బీ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి మున్సిపాలిటీలో పర్యావరణ పరిరక్షణకు చర్యలు

## రూ.5 వేల జరిమానా విధింపు



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 24) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ టి.కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంచిరేవుల, కోకాపేట్‌లో సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రైడింగ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నిర్వాహకులకు రూ.5 వేల జరిమానాను విధించారు. ప్లాస్టిక్ మొత్తం 45 కేజీలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వెహికిల్ సూపర్ వైజర్ రాహుల్, మంచిరేవుల సూపర్ వైజర్ వంశీ, కోకాపేట్ సూపర్ వైజర్ మహిపాల్, విలేజ్ కామాటీలు పాల్గొన్నారు.

### రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముదిరాజ్ నాయకులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : రాష్ట్రంలో ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మాసబ్ ట్యాంక్ డీఎస్ఎస్ భవనంలో వివిధ ముదిరాజ్ సంఘాల ముఖ్య నాయకులు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను ముదిరాజ్ కార్పోరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మెన్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ ద్వారా నిరుపేద కుటుంబాలకు లబ్ధి పొందేలా పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్‌ల అభ్యున్నతికి పలు అంశాలపై కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్‌కు వివరించడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## నకిలీ వాహనాల పాలసీలను తయారు చేస్తున్న వ్యక్తుల అరెస్టు

షాబాద్ మండల పరిధిలో కొందరు వ్యక్తులు నకిలీ వానాల పాలసీలను తయారు చేస్తున్నారని, అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నారని షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల సమయం లో ఫిర్యాదు దారుడు మృణాల్ ఇచ్చిన సమాచారం మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 24.01.2025 రోజు ఉదయం 07 గంటల సమయం లో ఇద్దరు వ్యక్తులను 1. పర్వతం షాదుల్‌ప్ శ్రీనివాస్ 2. పట్నం ప్రవీణ్ లను అదుపులోకి తీసుకొని విచారించగ వీరితో పాటుగా ఇంకా ముగ్గురు వ్యక్తులు ఏజెంట్లు గా ఉన్నారని తెలిపారు.పోలీసులు వీరి వద్దనుండి 26 నకిలీ వాహనాల పాలసీలను మరియు ఒక ల్యాప్టాప్ ని సద్వినియోగం చేసుకున్నారు. అయితే ఇట్టి వ్యక్తులు అమాయకపు ప్రజలను మోసం చేస్తూ సంబందిత కంపెనీ లోగోలను సంతకాలను ఫోర్జరీ చేస్తున్నారని,వీరిని గురువారం జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించామని తెలిపారు. ఎవరైనా ఈ విధంగా నకిలీ వాహనల ఇన్సూరెన్స్ లను ఇస్తున్నట్లు తెల్సిన వెంటనే షాబాద్ పోలీస్ స్టేషన్ కి వెంటనే తెలుపగలరని షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపారు.

## నార్సింగిలో దులియా జాతి గేద...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 24)ః నార్సింగి వ్యవసాయ మార్కెట్ లో పశు సంక్రాంతి జాతర సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నుండి నార్సింగి వ్యవసాయ పశుల మార్కెట్‌లోకి పెద్ద ఎత్తున పశువుల క్రయ విక్రయాలు జరిగాయి. ఈ సందర్భంగా పశువుల సంతలో గుజ రాత్ రాష్ట్రానికి చెందిని దులియా జాతి గేదే ఏకంగా 4లక్షల 50వేల రూపాయలకు శేరిలింగంపల్లి మండలం నల్లగండ్ల గ్రామానికి చెందిన వెంకటరేడ్డి కొనుగోలు చేయగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కోట వేణుగౌడ్ కొనుగోలు రసీదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దశరథ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దాసర్లపల్లిలో శ్రీరుద్ర సహిత శత చండీయాగం

### 108 యజ్ఞ గుండాలలో శత చండియాగం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దాసర్లపల్లిలో శ్రీరుద్ర సహిత శత చండీయాగం ఈ నెల 26 నుండి 28 వరకు నిర్వహించడం జరుగుతుంది.దాసర్లపల్లిలోని శ్రీమాత వేద విజ్ఞాన ప్రచార పరిషత్ కీ.శేలు రేవల్లి జనార్ధన్ శర్మ వ్యవసాయ క్షేత్రంలో చండీయాగంకు నిర్వాహికులు ఏర్పాట్లు చేస్తున్నారు.శుక్రవారం యాగం ఏర్పాట్లను శ్రీమాత చండీ ఉపాసకులు, భక్తి టీవీ కోటీ దీపోత్సవ పురోహితులు రేవల్లి రాజు శర్మ పరిశీలించారు.

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 24) : మండల కేంద్రానికి చెందిన పోతుగంటి బాలకిష్టయ్యకు ప్రమాదవశాత్తు చెయ్యి విరిగి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం హైదరాబాదులోని జీవన్ ఆసుపత్రిలో బాధితుడిని పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహారెడ్డి, తుమ్మ నరసింహ, బోళ్ల యాదగిరి, పురుషోత్తం, సురేష్, పాల్గొన్నారు.

## అంత్యోదయ కార్డులలో అనర్హులను తొలగించాలి

### ★మాజీ వార్డు సభ్యులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలకు అందించే అంత్యోదయ కార్డులను అనర్హులతో చేతిలో ఉన్నాయని వాటిని తొలగించి పేదవారికి అందించాలని మాజీ వార్డు సభ్యులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్ కోరారు. శుక్రవారం తాహసీల్దార్ కె .గోపాల్‌కు మండల కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని నేదునూరులో 58 అంత్యోదయ కార్డులు ఉన్నాయని అందులో అనర్హులు ఉన్నారని అందులో నుండి తొలగించి అర్హులైనా వారికి ఇవ్వాలని తాహసీల్దార్‌ను కోరినట్లు రవిందర్ తెలిపారు. ఎంఆర్‌వో సానుకూలంగా స్పందించారని క్షేత్ర స్థాయిలో పర్యటించి గుర్తిస్తామని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ కలిసిన కాంగ్రెస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 24): ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నగరి ప్రీతంను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు. శుక్రవారం జేపీ దర్గా పర్యటనలో భాగంగా శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు శ్రీధర్, ఉపాధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో కందుకూరు, నేదునూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదే కుమార్, బొర్ర సురేష్‌లు కలిసి శాలువాతో సన్మానించారు.

## ఢిల్లీ సీమపురి అసెంబ్లీ కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జిగా జల్పల్లి నరేందర్



శంషాబాద్, మేజర్ న్యూస్ ( జనవరి 24) 5 : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీమాపురి నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార ఇంచార్జ్ గా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్పల్లి నరేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జల్పల్లి నరేందర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను నాకు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు నా శాయశక్తుల కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సీమాపూరి నియోజకవర్గంలో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో గెలిచి అధికారం చేపడుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

విదేశీ పర్యటను విజయవంతంగా ముగించుకుని హైద్రాబాద్‌కు వచ్చిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు శుక్రవారం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పీసీసీ కార్యదర్శి ఎల్మటి అమరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతంపలికారు.
మేజర్‌న్యూస్, జల్‌పల్లి



# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

● ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య ● స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 24): స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య అన్నారు. శుక్రవారం కుల్కచర్ల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని విద్యార్థి విద్యార్థులందరికీ వాసవి క్లబ్ షాద్ నగర్ వారి ఆధ్వర్యంలో వైట్ అండ్ వైట్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి ఎలుకుర్తి శ్రీనివాసులు, వాసవి క్లబ్ షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు కల్వ మాణిక్యం మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేద విద్యార్థులు కావడం వల్ల మా వంతుగా అనేక పేద విద్యార్థులకు సహాయ సహకారాలు మా సంఘం తరపున ఉంటాయని తెలియజేశారు. ఇప్పాయిపల్లి గ్రామ విద్యార్థులకు పదో తరగతిలో ఉత్తీర్ణ శాతం పెంచి మీ పాఠశాలకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ సంవత్సరం పదవ తరగతి పాసైన విద్యార్థులకు ఇంటర్ లో మీకు ఏమైనా స్టడీ మెటీరియల్ కావాలనుకుంటే మా వంతుగా తప్పకుండా మా సహాయ సహకారాలు విద్యార్థులకు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొప్పూరి నవీన్, కోశాధికారి గుబ్బ సురేష్, క్లబ్ సభ్యులు సూరి శెట్టి నరసింహులు, గుప్తా యంసాని శ్రీనివాసులు, పెద్ది రామ్మోహన్, గుడపల్లి వెంకటరమణ, తాటి విజయ్ కుమార్, యమ శ్రీనివాసులు, గుబ్బ రాఘవేందర్, గ్రామ నాయకులు ఆనంద్, శంకర్, నీల రాఘవేందర్, బాల చంద్రయ్య, ఉపాధ్యాయులు సరిత, రుక్మిణి, శివశంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమూద్, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పేర్లు లేకుంటే ధరఖాస్తులు చేసుకొండి

ఎంపిడిఓ రాజమల్లమయ్య.




గ్రామ సభలో పాల్గోన్న అధికారులు,నాయకులు

మర్పల్లి మే.ర్న్యూస్ (జనవరి24)ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్నా పేర్లు రాని లబ్దీదారులు గ్రామ సభలలో ధరఖాస్తులు చేసుకోవచ్చుననీ మర్పల్లి ఎంపిడిఓరాజమల్లమయ్య పేర్కోన్నారు.ధరఖాస్తులు చేసుకొన్న వాటిని పైఅధికారులకు పంపిపరిశీలించి అర్హులైనా ప్రతి లబ్ధీదారులకు మంజూరి జరుగుతుందనీ వారు పేర్కోన్నారు.మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామంలు శుక్రవారం నాడు గ్రామంలో గ్రామ సభ నిర్వయించారు ఆసందర్భంగా ఎంపిడిఓ రాజమల్లయ్య,సీనియర్ నాయకులు గూడెంరాములుయాదవ్‌లు మాట్లాడుతూ ప్రజాపాలనలో పేర్లు రానివారు దిగులు చెందకుండా గ్రామ సభలలో ధరఖాస్లు చేసుకోవాలనీ అర్హులైనా ప్రతి లబ్దీదారునికి నిరంతరంగా ప్రభూత్వ సంక్షేమపథకాలు అందజేస్తామనీ వారుచించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటివి ప్రతి అర్హులైనా లబ్దీదారులకు అందివ్వడమే కాంగ్రెస్‌ప్రభూత్వ ల్యోమనీ వారు తెలిపారు.రేసన్‌కార్డు,లేకున్న ప్రభూత్వ పథకాలను అందివ్వడంలో తమ వంతుగా కృషిచేస్తామనీ వారు తెలిపారు స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్థానికకులనీ వారి అదేశం మెరకు మరిన్ని నిధులిచ్చి ప్రతి పేదవాడినిఆదుకోవడంలో ముందుంటామనీ రాములుయాదవ్ తెలిపారు ప్రతి పేదవాడిని ఆదుకోడం కోసం ప్రసాద్‌కుమార్ సిద్దంగా ఉన్నాడనీ ఎవ్వరు నిరాశసడకుండా అర్హులైనా ప్రతి లబ్దీదారుడు ధరఖాస్తు చేసుకోవాలనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు టి.సురేశ్‌యాదవ్,నాయకులు క్రిష్ణారెడ్డి,నాగెష్, రఫి,ఎం సురేశ్,రమేశ్‌పవాకర్, రాచన్న,సంజీవరెడ్డి, మధూకర్‌రెడ్డి, సగ్రీవ,తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో కోటి రూపాయలతో నిర్మాణం అవుతున్న నిత్య అన్నాదాన సత్రం

● భద్రే స్వర స్వామి సన్నిధిలో సుందరంగా నిర్మాణం అవుతున్న సత్రం ● దాతల విరాళాల తో సాగుతున్న పనులు ● బుయ్యాని బ్రదర్స్ సూచనలతో వేగంగా పనులు సాగిస్తున్న టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్



సత్రం నిర్మాణం పనులను చూస్తున్న చెర్మన్ కిరణ్

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 24): తాండూరు పట్టణంలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీ భావిగి భద్రే స్వార స్వామి వారి సన్నిధిలో నిత్యం అన్నదానం సత్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ సత్రం నిర్మాణం ఒక్క కోటి రూపాయలఅంచనాలతో పనులు సాగుతున్నాయి. దేవాలయంకు అనుకోని ఉన్న చోట ఈ పనులను వేగవంతం గా సాగిస్తున్నారు విశాలవంతమైన ప్రాంతంలో ముందుగా రెండు వంట గదులు, ఒక్క స్టోర్ రూమ్, ఒక్క హాల్, మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా బాత్ రూమ్‌లు నిర్మిస్తున్నారు వీటితో పాటు అదనంగా రెండో ఫ్లోర్‌లో కూడా మరికొన్ని గదులను నిర్మించాలని తల పెట్టారు. ప్రస్తుతం వరకు దాతలు ఇచ్చిన విరాళాలతోనే పనులు సాగుతున్నాయి నిత్య అన్నదానం సత్రంకు నిధులు కావాలి అని ఇప్పటికే ఎండోమెంట్ శాఖ మంత్రిని టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్, ఎమ్మెల్యే సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి తో కలిసి వెళ్లి నిధులు కావాలి అని కోరారు యువకుడైన టెంపుల్ చెర్మన్ పటేల్ కిరణ్ ఎంతో శ్రామిస్తూ ముందుకు అందరి సహకారంతో సత్రం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఆయన సోదరుడైన శ్రీనివాస్ రెడ్డి సలహాలు, సూచనలతో ముందుకు సాగుతూ టెంపుల్ అభివృద్ధి పట్ల దృష్టిపెట్టారు ఇందులో భాగంగానే శుక్రవారం నాడు పటేల్ కిరణ్ సత్రం నిర్మాణం పనులను పర్యవేక్షణ చేశారు. అందరి సహకారం తో అభివృద్ధి పనులు చేసి, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తాం అని కిరణ్ చెప్పారు.

# అంతారం ప్రజాపాలనలో అధికారులను ప్రశ్నించిన నాయకులు

ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇళ్లు ఉన్నవారికే ఇచ్చారని ఆరోపణ



అధికారులను ప్రశ్నిస్తున్న నాయకులు.

తాండూరు రూరల్,మేజర్ న్యూస్(జనవరి 24): ప్రజా ప్రభుత్వం గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా తాండూరు మండల పరిధిలోని అంతారం ప్రజాపాలనలో అధికారులను గ్రామానికి చెందిన నాయకులు ప్రశ్నించారు. శుక్రవారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేకాధికారిగా మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ప్రతిభ పాల్గొనగా, ఉపాధి హామీ ఏపీవో నరోత్తంరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల జాబితాను చదివి వినిపించగా, అదే గ్రామానికి చెందిన కొందరు నాయకులు పార్టీలకతీతంగా ఏపీవో నరోత్తంరెడ్డిని ప్రశ్నించారు. అంతారంకు 770 ఇళ్లు జాబితా తయారు చేయగా, 380 ఇళ్లు అర్హులుగా ఉన్నట్లు జాబితాను అధికారులు చదివి వినిపిస్తుండగా, మహిళలు ఒక్కసారిగా ఇళ్లు ఉన్నవారికే మ ళ్లీ ఇస్తారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులుగా ఉన్న వారికే అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయ ణరెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంత్ కుమార్, నాయకులు ప్రకాష్, రాజు, డప్పు రాజు, అంబ్రేష్ తదితరులున్నారు. ఈ విషయంపై ఏపీవో నరోత్తంరెడ్డి మాట్లాడుతూ.... అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు.

# ఫోన్ పోగొట్టుకుపోతే ఫిర్యాదు చేయాలి

● కొడంగల్ ఎస్ఐ జీవీ.సత్యనారాయణ



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను అందిస్తున్న ఎస్ఐ జీవీ.సత్యనారాయణ

కొడంగల్, జనవరి 24 (మేజర్ న్యూస్): ఫోన్ పోగొట్టుకుపోతే లేదా దొంగతనం జరిగితే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కొడంగల్ ఎస్ఐ జీవీ.సత్యనారాయణ తెలిపారు. సెల్‌ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొడంగల్ మండలంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో రికవరి చేసి శుక్రవారం అందించినట్లు తెలిపారు. కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన మహేశ్, కోస్గి మండలంలోని నాచారం గ్రామానికి చెందిన సురేశ్ తమ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్నట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీఈఐఆర్ గురించి వివరిస్తూ దొంగతనం కాబడిన లేదా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ల ఆచూకీ కోసం ప్రతీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన

# చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సీసీ రోడ్డు నిర్మణ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 24) : పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ పరిధి నారపల్లి సప్తగిరి కాలనీ దాదాపు రూ.10 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీఠ వేస్తుందని అన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా పనులు పూర్తి చేయాలని సదరు గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్ రవీందర్, ఏఈ మహిపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, ఆకిటి బాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహ భరితంగా వాలీబాల్ పోటీలు..

● మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో జర్నలిస్టులకు ఆటల పోటిలు



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం.

మేడిపల్లి,మేజర్ న్యూస్ (జనవరి 24):గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం నాడు జర్నలిస్టులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ సలహాదారు వీఎస్ఎన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ..... నిత్యం ప్రజా సమస్యలతో పాటు,ఇతర అంశాలపై వార్తా సేకరణలో బిజీగా ఉండే జర్నలిస్టులకు ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కల్యాకారి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రాము యాదవ్ లతో పాటు క్లబ్ సభ్యులు, పాషా క్రికెట్ అకాడమీ నిర్వహకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గుర్రంపల్లి జాతర

**- గంధలంకరణలో పాల్గొన్న భక్తులు - జాతర ఉత్సవాలకు భారీగా పోలీస్ బందోబస్తు**

**- జాతర ఉత్సవాల్లో పాల్గొన్న తహసీల్దార్ జగదీశ్వర్, సీఐ వెంకటేశ్వర్లు**



జిల్లేడు చౌదరిగూడెం, జనవరి 24,(మేజర్ న్యూస్): రంగా రెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడెం మండలం లోని గుర్రంపల్లి గ్రామంలో గుర్రం జాతర ఉత్సవాలు శుక్రవారం నాడు అంగరంగా వైభవంగా భక్తుల జన సందోహం మధ్య ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు జరిగే జాతరకు తెలంగాణ తోపాటు కర్ణాటక, మహారాష్ట్ర లనుండి అనేక మంది భక్తులు విచ్చేసి తమ మొక్కులు చెల్లించుకుంటారు. ప్రధానంగా నాలుగు రోజులు వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయి. మొదటి రోజు గంధలంకరణ, రెండవ రోజు దీపదుపా అలంకరణ, ఆదివారం నాడు కందుర్లు, సోమవారం కవాలి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా నిర్వాహకులు ఆలయ ప్రాంగణంను రంగు రంగుల పూలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు గంధం ఉత్సవం కావడంతో మండలంలోని జిల్లేడు, చౌదరిగూడ, ఇంద్రానగర్ గ్రామాల నుండి భక్తులు గంధం ను గ్రామంలోకి తీసుకుని రాగా గ్రామస్థులు అందరు కలసి గ్రామం నుండి అందరు కలసి భారీ ఊరేగింపుగా వచ్చి గంధలంకరణలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడెం ఎస్సై విజయ్ కుమార్, కొందుర్గు ఎస్సై కృష్ణయ్య పర్యవేక్షణలో పోలీస్ లు భారీ బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జిల్లేడు చౌదరిగూడెం తహసీల్దార్ జి జగదీశ్వర్ జాతర ఉత్సవాలలో పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం తహసీల్దార్ జగదీశ్వర్, రెవెన్యూ ఇన్స్పెక్టరు శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది వెంకటేష్, ప్రవీణ్, వెంకటేష్ లు పాల్గొని మొక్కులు





చెల్లించారు. ఈ ఉత్సవాలలో నిర్వాహకులు కాంగారు జగదీశ్వర్ రెడ్డి, కాంగారు శ్రీనివాస్ రెడ్డి, కాంగారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసిలు బండి గోపాల్, పులిమద్ది గోపాల్, పెద్ద కుర్వ మల్లేష్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పశు సంక్రాంతి

**- పలు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు - ప్రత్యేక ఆకర్షణగా పలు రకాల పశు సంతతి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 24) : అనాదిగా వస్తున్న ఆచారాన్ని ఇప్పటికీ నార్సింగి మార్కెట్ కమిటీ సభ్యులు కొనసాగుతుంది. భారతీయ సంస్కృతిలో పశువు సంపదకు ప్రత్యేక స్థానం ఉంది. పూర్వకాలంలో ప్రతి ఇంట్లో పశువులు ఉండేవి. వాటితోనే జీవనం కొనసాగించేవారు. కాలక్రమంలో ఆధునిక యుగంలో పశువు పెంపకాలను చాలా మంది మర్చిపోయారు. దశాబ్దాల కాలం నుంచి నార్సింగి గ్రామంలోని పశువుల మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ మార్కెట్‌లో దేశ నలుమూలల నుంచి వివిధ రకాల పశువుల క్రయ విక్రయాలు జరుగుతూ ఉంటాయి. దీంతో పాటు సంక్రాంతి పండుగ తర్వాత ఎక్కడ లేని విధంగా నార్సింగి మార్కెట్లో పశు సంక్రాంతి జాత రను చేస్తారు. ఈ పశు సంక్రాంతిలో పాడి పరిశ్రమకు చెందిన యజమానులు కొత్త గేదెలను కొనడం అనాదిగా కొనసాగుతుంది. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం నూతనంగా ఎన్నికైన నార్సింగి మార్కెట్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పశు సంక్రాంతిని నిర్వహించారు. ఇక్కడ మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, పంజాబ్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ మన రాష్ట్రాల నుంచి ఆవులు, గేదెలను తీసుకొచ్చి వ్యాపారం చేస్తుంటారని వేణుగౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో గుడి





మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, రామకృష్ణారెడ్డి, మాజీ చైర్మెన్ ప్రవీణ్ యాదవ్, దుద్దు కిరణ్, డప్పు నవీన్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, భోగాల శ్రీనివాస్, అంకం శ్రీనివాస్ నేత, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## చేతిరాత బాగుంటే తలరాత మారుతుంది

★జాతిపిత మహాత్మా గాంధీ మాటలు విద్యార్థుల ముందు ఉంచారు

★లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 24):చేతిరాత బాగుంటే తలరాత మారుతుందని భారత జాతిపిత మహాత్మా గాంధీ అన్నాడని, లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్ధాల బీరప్ప అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనున్న లార్డ్స్ పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలోనూ రాణించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. లార్డ్స్ హైస్కూల్లో విద్యార్థులుకు దస్తూరి (చేతిరాత పోటీలు) నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ... మన జాతిపిత గాంధీజీ అన్న మాటలు విద్యార్థుల ముందు ఉంచుతూ మన చేతిరాత బాగుంటే మన తలరాత మారుతుందని అన్నవాక్యాన్ని జాతిపితను గుర్తు చేశారు. మన అందమైన చేతిరాతతో వ్యక్తిత్వాన్ని ప్రవర్తనను ఏకాగ్రతను సహనం వంటి లక్షణాలు అలవాడతాయని వీటితో పాటు పరీక్షలలో మంచి మార్కులు వస్తాయని అందుకోసమే చేతిరాతలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం లార్డ్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రామిడి సంతోష చేతిరాతలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, ఇన్చార్జి రేఖా సాగర్, దస్తూరి శిక్షకుడు వెంకట్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశంలోనే అతిపెద్ద పెట్ ఎక్స్‌పో జనవరి 31 నుండి హైటెక్స్‌లో కిడ్స్ ఫెయిర్, కిడ్స్ బిజినెస్ కార్నివాల్ అనే రెండు ఎక్స్‌పోలతో నిర్వహించబడనుంది

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మూడు ఆసక్తికరమైన ఎక్స్‌పోలు--భారతదేశంలో అతిపెద్ద పెట్ ఎక్స్‌పో-పెటెక్స్; జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు మూడు రోజుల పాటు కిడ్స్ ఫెయిర్, తొలి కిడ్స్ బిజినెస్ కార్నివాల్ జరగనుంది. హైటెక్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో హైటెక్స్ బిజినెస్ హెడ్ టిజి శ్రీకాంత్ మాట్లాడుతూ, పెటెక్స్, కిడ్స్ ఫెయిర్, కిడ్స్ బిజినెస్ కార్నివాల్‌తో పాటు భారతదేశంలోని ప్రధాన పెట్ ట్రేడ్ ఫెయిర్ కూడా నడుస్తుందని అన్నారు. కార్నివెల్ మద్దతుతో, పెటెక్స్ 60-ప్లస్ ఎగ్జిబిటర్లను కలిగి ఉంటుంది. కొంతమంది ఎగ్జిబిటర్లు టర్కీ, చెక్ రిపబ్లిక్, జపాన్, సింగపూర్, జర్మనీ వంటి వివిధ దేశాల నుండి వచ్చారు. ఇది పెంపుడు జంతువుల తల్లిదండ్రులు, పెంపుడు జంతువుల ప్రేమికులు, ఔత్సాహికులను ఒకచోట చేర్చుతుంది. సందర్శకులు ప్రదర్శనలో 70-ప్లస్ రకాల అలంకారమైన చేపలు, గుర్రాలు, పక్షులు, అంతర్జాతీయ పిల్లుల ఛాంపియన్‌షిప్, కుక్కల ఫ్యాషన్ షో, 9 స్కూల్ ద్వారా కుక్కలా యొక్క చురుకుదనం విధేయత ప్రదర్శనలు, స్కూపీ స్క్రబ్ ద్వారా కుక్కల కోసం ఉచిత బేసిక్ గ్రూమింగ్ మున్నగునవి సందర్శించవచ్చును. క్యాట్ ఛాంపియన్‌షిప్‌ను ఇండియన్ క్యాట్ క్లబ్ నిర్వహిస్తుంది. ఇందులో 200-ప్లస్ రకాల పిల్లులు ఉంటాయి. కొన్ని అరుదైన జాతులలో మైనేకూన్ (ప్రపంచంలో అతిపెద్ద-పరిమాణ పెంపుడు పిల్లిగా పరిగణించబడుతుంది) ఉన్నాయి. ఇవి చాలా పొడవాటి చెవులు, మందపాటి బరువైన పొరలతో శరీరాన్ని కలిగి ఉంటారు. వీటి ధర రూ.1.1 లక్షల నుంచి 2 లక్షల వరకు ఉంటుంది. మరొక అరుదైన జాతి బ్రిటిష్ చిన్న జుట్టు పిల్లి . ఈ జాతి భారతదేశంలో పెరుగుతున్న జాతి. ఈ జాతులు ప్రత్యేకమైన పూర్తి బుగ్గలతో చిన్న, మందపాటి బొచ్చు గల పిల్లులు. వాటిలో చాలా వరకు నీలం రంగులో రాగి-రంగు కళ్లతో ఉంటాయి. దీని ధర రూ.80,000 నుంచి రూ.1.5 లక్షల వరకు ఉంటుంది. అక్షయకల్ప ఆర్గానిక్ కిడ్స్ ఎక్స్‌పో యొక్క 17వ ఎడిషన్‌కు మద్దతు ఇస్తుంది మరియు 60 మందికి పైగా ఎగ్జిబిటర్లు ఇందులో పాల్గొంటున్నారు. ఇది పిల్లలు, కెరీర్‌లు, వ్యక్తిత్వ వికాసం మరియు కార్యకలాపాలకు సంబంధించిన ఉత్పత్తులు, సేవలను తెలియజేస్తుంది. మొదటిసారిగా కిడ్స్ బిజినెస్ కార్నివాల్ ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించబడుతోంది. దీనికి మేరు ఇంటర్నేషనల్ స్కూల్ మద్దతు ఇస్తుంది. ఇది పిల్లల వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రదర్శిస్తుంది. ఇది వ్యాపార ప్రణాళిక పోటీ, ఉత్పత్తుల ప్రదర్శన మొదలైనవి కలిగి ఉంటుంది. ఎలక్ట్రానిక్స్‌లో కార్డ్ గేమ్ వంటి పిల్లల ఉత్పత్తులు, సేవల యొక్క ఆసక్తికరమైన క్రియేషన్‌లు, ఆవిష్కరణలు; (మీరే చేయండి) రోబోటిక్ ప్రాజెక్టులు, పెబుల్ ఆర్ట్, గేమ్స్; అయస్కాంత బుక్‌మార్క్‌లు, విద్యార్థులచే రచించబడిన పుస్తకాలు, చేతితో తయారు చేసిన కొబ్బరి చిప్పల ఉత్పత్తులు మొదలైనవి. 90 మంది కిడ్‌ప్రెన్యర్లు పాల్గొంటారని భావిస్తున్నారు. కిడ్స్ రన్ 4, 2, 1 వంటి మూడు విభిన్న రన్ కేటగిరీలుగా నిర్వహించబడుతుంది. ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటలకు గిగ్లెమగ్ నిర్వహిస్తుంది. 3 నుంచి 13 ఏళ్లలోపు 1000 మంది పిల్లలు పాల్గొంటారు.

మస్కతి ఇండియా బేక్ షో యొక్క 6వ ఎడిషన్ మూడు రోజులూ నిర్వహించబడుతుంది. షో విజేత రూ. 1.4 లక్షలు బహుమతి పొందే అవకాశం ఉంటుంది. 25000 పైగా సందర్శకులు సందర్శిస్తారని అంచనా. జనవరి 31లోపు ముందుగా బుక్ చేసుకున్నట్లయితే ప్రవేశ టిక్కెట్ రూ. 399/-, తరువాత రూ. 449/- అవుతుంది. ఇది మూడు రోజులకు వర్తిస్తుంది. ఇన్‌సైడర్ ద్వారా టిక్కెట్‌లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు.

# తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం.. అభివృద్ధిని సాధిస్తాం...

- గత ప్రభుత్వంలొ మున్సిపల్‌ను బ్రష్టు పట్టించారు
- ప్రజల అవసరాలను బట్టి కాంగ్రెస్ పాలన నడుస్తుంది
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి




వార్డు సభల్లో పాల్గొన్నాఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 24)ః తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాం అని, ఇక అభివృద్ధిని సాధిస్తాం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన వార్డు సభల్లో భాగంగా శుక్రవారం నాడు తాండూరు మున్సిపల్ పరిధి లోని 33వ వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాండూరు ను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని అన్నారు. పట్టణ అభివృద్ధి కి అదనపు నిధులు తెస్తా అని చెప్పారు. గత ప్రభుత్వం లొ తాండూరు మున్సిపల్ ను బ్రష్టు పట్టించారు అని, వారి వారి వ్యక్తి గత ప్రయే జనాల కోసం అభివృద్ధి ని జరుగ నివ్వ లేదు అని అన్నారు. పేద



సభకు హాజరైన ప్రజలు

ప్రజలకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు జరుపుతుందని చెప్పారు. తాండూరు లొ ప్రధాన సమస్య లైన చిలుక వాగు, కోసం పద హరు కోట్లు, గొల్ల చెరువు కోసం ముప్పై కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. త్వరలొ ఈ పనులు ప్రారంభం చేస్తాం అని అన్నారు. గత పాలకులు నిత్యం హైదరాబాద్ రోడ్ పైననే ప్రయాణం చేశారు తప్ప, అభివృద్ధి చేయలేదు అన్నారు. తమ ప్రభుత్వం రాగానే అన్నీ రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగింది అని చెప్పారు. ఇండ్లు, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరప్రక్రియ అని చెప్పారు పథకాలు అందరకి ఇస్తాము అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చెర్మన్ స్వప్న, కౌన్సిలర్స్ విజయదేవి, ప్రభాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, రాజాక్, నేతలు అబ్దుల్ రాహుఫ్, అభిబ్ లాల, నర్సిములు, సర్దార్ ఖాన్తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వృత్తి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న వ్యాపారస్తులు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 24)ః కుల్కచర్ల మండల పరిధిలో ధాన్యం క్రయ విక్రయాలు చేసుకునేందుకు మార్కెట్ కమిటీ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోనీ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుదారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు అనుమతులు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శివరాజ్, బుగ్గమ్మ, స్థానిక వ్యాపారస్తులు రమేష్, ప్రవీణ్, సత్యం, వెంకట్ తదితరులు ఉన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో తాండూరు మండల నాయకుల సమావేశం.....

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరిపెట్ వీరేందర్ రెడ్డి




బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరిపెట్ వీరేందర్ రెడ్డి.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 24):
ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసంపై నేడు తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరిపెట్ వీరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి తాండూరు మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొనాలని,సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్
- కుల్కచర్ల కేజీబీవీలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 24)ః బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో ఉన్నతంగా జీవించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ... సమాజంలో మహిళల హోదాను పెంచు కోవాలన్నారు. అమ్మాయిలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొంటు న్న వివిధ రకాల సాంఘిక వివక్ష, దోపిడీని గురించి అవగాహన కల్పించారు. బాలుర తో పాటు బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ మహిళా శక్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం

- నేడు కొడంగల్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



కొడంగల్, జనవరి 24 (మేజర్ న్యూస్): ప్రజాసామ్యంలో ఓటు వజ్రయుధం లాంటిదని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. ఓటర్లందరూ 'నేను కచ్చితంగా ఓటు వేస్తాను' అనే నినాదంతో ప్రతీ సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా సహకరిస్తామని, కులం, వర్గం, ధనిక, పేద తేడా లేకుండా నిర్భయంగా ఓటు వేయడం కోసం జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా శనివారం ఓటరు ప్రతిజ్ఞతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు తెలిపారు.

## ఘట్‌కేసర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 24): ఘట్‌కేసర్‌లో శుక్రవారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో జరిగిన ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, స్థానిక కౌన్సిలర్‌లతో కలిసి సీసీ, బీటీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపలు చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, క మీషనర్ చంద్రశేఖ ర్‌గుప్త, కౌన్సిలర్‌లు వెంకట్‌రె డ్డి, రమాదేవి మహిపాల్‌గౌడ్, సంగీత ప్రభాకర్‌రెడ్డి, అంజనేయులుగౌడ్, అనురాధ రాఘవరెడ్డి, నస్రీన్‌సుల్తాన, నాగజ్యోతి నర్సింగ్ రావు, హేమలత గోపాల్‌రెడ్డి, శశికళ దేవేందర్, మల్లేష్, పద్మారావు, జహంగీర్, వసంత శ్రీనివాస్‌గౌడ్, నరేష్‌యాదవ్, నర్సింగ్‌రావు, రవీందర్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలు యాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, కొంతం అంజిరెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపాలిటీ రెండవ వార్డులో సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మూడవ వార్డు పరిధిలోని దత్తాత్రేయనగర్‌లో సీసీ రోడ్డు పనులను స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేస్తున్న చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి.

## స్థానిక సంస్థ ఎన్నికలో ఏంఐఎం పార్టీ సత్తా చాటాలి

- విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించిన ఏంఐఎం ఎమ్మెల్యే ముబీన్




వికారాబాద్ఎంఐఎం పార్టీ నాయకులతో ఎమ్మెల్యే ముబీన్

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జనవరి 24)ః విద్యార్థులు బాగా చదువుకొని ఉన్న స్థాయికి చేరుకోవాలని బహదూర్ పుర ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్ అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ ను ఏంఐఎం పట్టణ అధ్యక్షులు ఉస్మాన్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముబీన్ మాట్లాడుతూ... విద్యార్థు లు మోడల్ పేపర్స్‌ను బాగా చదివితే 10వ తరగతి లో మంచి ర్యాంక్ సాధించవ చ్చునని తెలిపారు. ఉపాధ్యాయుల సలహా సూచనలు పాటించాలని విద్యార్థులకు తెలిపారు. ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటా యన్నారు. అనంతరం వికారాబాద్ ఏంఐఎం కార్యాలయంలో టౌన్ కమిటీ క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏంఐఎం నాయకులు షరీఫ్, ధరూర్ మండల అధ్యక్షులు ఖురేషి, ఇమ్రాన్ నాయకులు పాల్గొన్నారు.